మీరు
శనివారం
"ఆంధ్ర సచిత్ర వారపత్రిక"
చదివినారా?

ఆంధ్రపత్రిక

స్థాపితం : 1929
తంతి : "ARYANIVAS" | ఫోన్ : 23136
గొప్ప కాపురపు భవనం.
అన్ని వైపుల వసతులు
ఆర్యనివాస్ (రిజర్వ్)
కల్బాదేవి, బొంబాయి - 2.

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 55 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 26-5-1958 Reg. No. M. 1118 4 పుటలు 7 నయాపైసలు

సిమెంటు ఉక్కు బదులుగా ఇతర వస్తువుల వాడకం

ఈ నెల 21 న, కాంగ్రాజిల్లాలోని తాండా గ్రామస్థులు, రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌కు స్వాగతపత్రం సమర్పించారు.

అణ్వస్త్ర పరీక్షల నిలుపుదల పర్యవేక్షణపై నిపుణుల పరిశీలన

రష్యాకు ఐక్ ప్రతిపాదన: 3 వారాల్లో జినీవాలో ఏర్పాటు

వాషింగ్టన్, మే 24: అణ్వస్త్ర పరీక్షల నిలుపుదలపై పర్యవేక్షణకు సంబంధించిన సాంకేతిక విషయాలను అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, రష్యా నిపుణులు పరిశీలించాలనీ, మూడు వారాలలో ఈ నిపుణుల సమావేశాన్ని జినీవాలో ఏర్పాటు చేయాలనీ సోవియట్ యూనియన్‌కు అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ప్రతిపాదించారు.

సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌కు వ్రాసిన లేఖలో అమెరికా అధ్యక్షుడు పై సూచనచేశారు. ఈ లేఖను మాస్కోలోని విదేశాంగ శాఖ కార్యాలయానికి నేటి ఉదయం అందజేశారు.

ఈ సమావేశంలో యితర దేశాలు కూడా పాలుగొనేందుకు అవకాశాన్ని కల్పించారు. తత్ఫలితంగా జపాన్, లేదా కెనడా నిపుణులను పంపే అవకాశం ఉందని అధ్యక్షుని కార్యదర్శి జేమ్స్‌హాగర్టీ తెలిపారు. సోవియట్ విదేశాంగ శాఖ పాలుగొనవచ్చునన్న ప్రశ్నకు సమాధానం ఇస్తూ, దానిని రష్యాయే నిర్ణయించవలసి ఉందన్నారు.

ఈ నెల లో మ్మిదవ తేదీన శ్రీ క్రుశ్చేవ్ నుండి వచ్చిన లేఖకు సమాధానంగా శ్రీ ఐసెన్‌హోవర్ ఈ ఉత్తరం వ్రాశారు. నిరాయుధీకరణ పర్యవేక్షణపై సాంకేతిక పరిశీలన జరగాలన్న తమ ప్రతిపాదనను సోవియట్ ప్రధాని కొంతి వరకయినా సమర్థించి నందుకు అమెరికా అధ్యక్షుడు సంతృప్తి పడ్డారు. అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి సంబంధించి జరిగే ఉల్లంఘనలను పరిశోధించే విధానాలను ఉభయ వర్గాలకు చెందిన నిపుణులు పరిశీలించాలని శ్రీ క్రుశ్చేవ్ అంగీకరించినట్లుగా అధ్యక్షుడు పేర్కొన్నారు.

ఈ సంప్రదింపులలో పాలుగొనేందుకు ప్రత్యేక అర్హతలు గలవారినే ఎన్నుకోవాలనీ, ఇందువల్ల రాజకీయ నిర్ణయాలు కాకుండా, శాస్త్రీయ నిర్ణయాలకు వచ్చే అవకాశం వుందనీ కూడా శ్రీ ఐసెన్‌హోవర్ సూచించారు.

వీరు ప్రాథమిక నివేదికను 80 రోజులోను, తుది నివేదికను అరవై రోజులోగాని. సాధ్యమైనంత త్వరలో గాని అందజేయాలనీ ఈ లేఖలో తెలిపారు. ఈ సంప్రదింపులను గురించి సమితి, దీనికి సంబంధించిన ఇతర వ్యవస్థలకు సమితి కార్యదర్శి ద్వారా అందజేస్తాం డాలని కూడా పేర్కొన్నారు.

సమావేశంలో పాల్గొనే అమెరికా శాస్త్రజ్ఞులు

ఈ సమావేశంలో పాల్గొనే ముగ్గురు ప్రముఖ శాస్త్రజ్ఞుల పేర్లను కూడా అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది. వీరి పేర్లు ఇవి: కాలిఫోర్నియా రేడియేషన్ పరిశోధక సంస్థ డైరెక్టరు డాక్టర్ ఎర్నెస్ట్ లారెన్స్. ఈయన నోబెల్ బహుమానంకూడా పొందారు. రెండవవారు డాక్టర్ జేమ్స్ బ్రాన్ ఫిస్క్. ఈయన కెల్ ఒలిఫాంట్ పేటెంటీ కార్యదర్శి ఉపాధ్యక్షుడు; అధ్యక్షుని శాస్త్రీయ సలహా మండలిలో సభ్యుడు. మూడవవారు డాక్టర్ రాబర్ట్ బాచర్. ఈయన 1946 నుండి 1949 వరకూ అణుశక్తి సంఘ సభ్యుడు; ఇప్పుడు అధ్యక్షుని సలహా మండలిలో సభ్యుడుగా, కాలిఫోర్నియా టెక్నాలజీ సంస్థలో భౌతిక శాస్త్ర అధ్యాపకునిగా ఉన్నారు.

బందిపోట్ల, దారిదోపిడీల నివారణకు కఠినచర్యలు

సంచార గస్తీదళాల ఏర్పాటు

హైదరాబాద్, మే 25: ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో దోపిడీలు, దొంగతనాలు అరికట్టడానికి పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు.

ఇటీవల హైదరాబాద్ జిల్లాలోని కాందూరి తాలూకాలో ఒక నెలలోనే బందిపోట్లు జరిగాయి. ఈ దోపిడీల్లో ఒక సందర్భంలో దొంగలు రైఫిల్సును ఉపయోగించి ముగ్గురు గ్రామస్థులను చంపి కొందరిని గాయపరిచారు.

ప్రతిజిల్లాలోనూ సంచారగస్తీ దళాలను ఏర్పాటుచేసి పహారా కాస్తుండమని జిల్లా పోలీసు అధికారందరికీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఉత్తరువులు ఇచ్చినట్లు తెలుస్తున్నది.

జాగ్రత్తగా వుండవలసిందని పోలీసు అధికారులు గ్రామస్థులను కూడా హెచ్చరించారు. గ్రామాలలో ఎవరైనా కొత్తవారిని చూసి వెంటనే సమాచారాన్ని అధికారులకు తెలియచేయమనికూడా పోలీసు అధికారులు గ్రామస్థులను కోరారు.

ఇండోనేషియా సైన్యాల హెచ్చింపు

జకార్తా, మే 24: [illegible] గురి 18 తేలుకుంటా [illegible] ఇండోనేషియా సైనికశాఖ ప్రకటించింది.

రష్యా భారత దేశాల మధ్యవిమానయానం

జూన్ మొదటి వారంలో ఒప్పందాలసంతకం

న్యూఢిల్లీ, మే 24: భారతదేశం, రష్యాలమధ్య పరస్పరి విమానయాన సౌకర్యాల ఏర్పాట్లనుగురించి వచ్చే వారం ఒప్పందం పూర్తిఅయి, సంతకాలు జరుగుతాయని అనుకుంటున్నారు.

కాలుతో కాలక్రితం ఈఒప్పందాన్ని గురించి మంతనాలుప్రారంభమైనాయి. ఇవి సంతృప్తికరంగా సాగుతున్నట్లు ఇరువర్గాల వారూ తెలుపుతున్నారు.

జూన్ 2 వ ఒప్పందంమీద సంతకాలు జరగవచ్చునని తెలుస్తోంది.

ఈసందర్భంలో భారత సోవియట్ ప్రభుత్వాలమధ్య వేగాత, ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్, ఏరోఫ్లాట్ల మధ్యకూడాఒప్పందంప్రాతుకుంటాయి. ఈ రెండు ఒప్పందాలమీద ఒక్కసారే సంతకాలు జరుగుతాయి. ఏరోఫ్లాట్ అంటే రష్యా విమానయాన సంస్థ.

ఇంజనీర్లు నిర్మాణానికి అవసరమైన సరకుల కొరత తీర్చాలి

ఆంధ్రప్రదేశ్ రవాణాశాఖ మంత్రి శ్రీ నరసింగరావు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 24: నిర్మాణ కార్యక్రమాలకు సిమెంటు, ఉక్కు మొదలైనవాటి కొరత ఏర్పడినప్పుడు వాటికి మారుగా ఇతర వస్తువులను వినియోగించుకొనే ఏర్పాటుచేయడానికి ఇంజనీర్లు, పూనుకోవాలని ఆంధ్రప్రదేశ్ రహదారిశాఖ ఇంజనీర్ల తృతీయ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ రాష్ట్ర రవాణా శాఖామంత్రి శ్రీ యం. నరసింగరావు అన్నారు. ఉక్కు, సిమెంటు ఉత్పత్తి తెలియని నాలుగువందల ఏండ్లక్రితం కట్టిన కట్టడాలు నేటికి కూడా చలనంలేకుండా ఉన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

కేంద్ర రైల్వే మండలి మాదిరిగా కేంద్ర రోడ్డు మండలిని ఏర్పాటుచేసి, రహదార్ల విషయంలో దేశం అంతటా ఒకే విధానాన్ని అవలంబించాలనే ప్రతిపాదనను భారత రహదార్ల సమావేశం పరిశీలించిందని ఈ సభ కధ్యక్షత వహించిన రహదారిశాఖ ప్రధాన ఇంజనీరు శ్రీ దురాని తెలిపారు.

శ్రీ నరసింగరావు ఇంకా ఇలా అన్నారు: "ఉక్కు, సిమెంటు ఉత్పత్తి పెరుగుతున్న విషయం పూర్వకాలంలో ప్రజలకు తెలియదు. ఏడాది, హైదరాబాదులో వాలుగువందల ఏండ్లక్రితం కట్టిన చార్మినార్, పురాణ పుల్ (పురాతన వంతెన) నేటికీ పరిశీలకుల నిలబడి, చలనంలేకుండా ఉన్నాయి. ప్రస్తుతం కొన్నిసమయాలలో నిర్మాణ కార్యక్రమాలకు సిమెంటు, ఉక్కు కొరత ఏర్పడుతోంది. ఈ విషయంలో ఇంజనీరు పరిశోధన సాగించి, నిర్మాణానికి కావలసిన సరకులకొరతను తీర్చాలి. ఒక విధంగా రహదారిశాఖ ఇంజనీరులు పుణులు; వారు నిర్వహించవలసిన పాత్ర ప్రముఖమైనది. ఒక ప్రత్యేక విభాగంలో ప్రావీణ్యం సంపాదించడంతోపాటు ఇతర విభాగాలలో కూడా సంబంధాలు పెట్టుకోవాలి. ఇందువల్ల సమన్వయం కలుగుతుంది. ఎవరికి వారు తమ ఉద్యోగధర్మాలను సరిగా నిర్వహిస్తున్నామన్న సంతృప్తిని పొందాలి. ఇది చాలా ముఖ్యం కూడా. తన బాధ్యతలను గుర్తించి, ప్రతిఉద్యోగి తనధర్మాన్ని నిర్వర్తించాలి. కొంతమందిఉద్యోగస్థులు ఒకచోట కూడినప్పుడు ఏ విషయమూ లేనట్లు తమ దుర్భరపరిస్థితులను గురించి మాత్రమే మాటాడుకొంటున్నారు. రహదారిశాఖోద్యోగులు తమకు ఉన్న తిపదవులు వచ్చే అవకాశాలు తిక్కువ అని, వచ్చినా ఎప్పటికో కాని రావనీ ఆపంతృప్తి చెందుతున్నారు. ఈ మధ్య ఇంజనీరింగ్ శాఖలో ఉన్న ఉద్యోగులు ఎంతో అధికమయ్యారు. ఇది వారికి తెలుసు. ఐతే కొద్దిమందిని సంతృప్తిపరిచేందుకు మాత్రం కొత్త ఉద్యోగాలను సృష్టించలేము."

ఆంధ్ర, తెలంగాణా ఉద్యోగుల మధ్య విభేదాలను అతిశయోక్తి చేయకుండా ఉన్నందుకు రహదారిశాఖ ఉద్యోగులను మంత్రి అభినందించారు. పక్షపాతరహిత పరిపాలనా విధానం రెండు ప్రాంతాలలోనువిభిన్నంగా ఉన్నదనీ, దీనిని ఏకంచేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందనీ ఆయన అన్నారు.

"ఒక ప్రాంతంలోని రోడ్డు పనిని చూసేందుకు వెళ్ళే రహదారిశాఖ ఉద్యోగి ఆ ఒక్కపనీ చూసితీరవలసి వస్తుంది. ఆ ప్రాంతంలో ఏ జరిగే ఇతర నిర్మాణాలతో ఆయనకు సంబంధంలేదు. వాటిని చూసేందుకు మరొకరు వెళ్ళాలి. ఈ విధంగా ప్రతి విషయంలోనూ కాలం వృథాకావడం; ఖర్చు పెరగడం జరుగుతోంది. రెండు పనులనూ ఒకే ఉద్యోగి పరిశీలించవచ్చు. కారణం ఏమంటే ఈ ఉద్యోగికి సాంకేతికంగా అర్హత వుంది" అన్నారాయన.

తాను నిస్సహాయులమైనట్లు ఉద్యోగులు చెప్పరాదంటూ, లక్ష్యాలను సాధించడానికి కొంతకాలం పట్టవచ్చునేకాని వాటి నిర్వహణలో లోటు వుండరాదన్నారు.

రహదారిశాఖ ఉద్యోగులకు ఉన్నతి పదవులు లభించే అవకాశాలు తగ్గిపోయాయని, అందువల్ల స్పెషల్ గ్రేడ్ పదవులను ఏర్పాటు చేయాలని సంఘ కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. సత్యనారాయణరావు సమర్పించిన విజ్ఞప్తిలో కోరారు.

(3 వ పేజీ చూడుడు)

ద్వంద్వ సుంక విధానానికి స్వస్తి

యూరప్‌లో భారత బృందం పర్యటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మే 24: ద్వంద్వ సుంక విధానాన్ని తిప్పివేయటంకోసం, యూరప్ దేశాలతో ఒడంబడికలను ఖరారు చేసుకోటానికి, నలుగురు పభ్యులుగల భారతీయ రాయబారబృందం, యీ 28 న యిక్కడనుంచి బయలుదేరివెళ్తున్నారు. వీరు పశ్చిమ జర్మనీ, స్విట్జర్లండ్, స్వీడన్ దేశాలను సందర్శిస్తారు. కేంద్ర రెవన్యూశాఖ కార్యదర్శి శ్రీ వి. కె. రాయ్, యీ బృందానికి నాయకత్వం వహిస్తారు. ఏ దేశంలో యీ ఆదాయం లభిస్తుందో, ఆ దేశానికే పన్ను విధిస్తుంది అనే ప్రాతిపదిక ఆధారంగా యీ ఒడంబడికలను కుదుర్చుకొంటారు. ఈ బృందం ఇంగ్లండ్‌కు కూడా వెళ్తారు. కాని అక్కడి యీ విధమైన ఒప్పందం కుదిరితే ఆశ ఆంతంగా కనిపించటం లేదు. ఈ విషయంలో యీ ఉభయ దేశాలమధ్య, విపరీతమైన అభిప్రాయభేదాలు ఉండటమే దానికి కారణము.

కాశ్మీర్‌లోని ముస్లిం సైన్యోద్యోగులు

న్యూఢిల్లీ, మే 24: కాశ్మీర్‌లోని భారతి సైనికదళంలోని ముస్లిం ఉద్యోగులు పాక్ అబుల్లా పట పానుభూతి కారణంగా భారత ప్రభుత్వం వారిని అక్కడినుంచి ఉపసంహరిస్తున్నదంటూ పాకిస్తాన్ వారా సంస్థ పంపిన వార్తను కరాచీపత్రిక 'డాన్' ఇటీవల ప్రచురించినది. ఈవార్త పూర్తిగా నిరాధారమైనదని కటకథ అని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఈ వేళ చెప్పారు.

అస్సాం సరిహద్దులలో పాక్ సైన్యాల సమీకరణ

టిటోకు నెహ్రూ శుభాకాంక్షలు

జనసందోహంలో

న్యూఢిల్లీ, మే 24: యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటో జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని శ్రీ నెహ్రూ, శుభాకాంక్షలు తెలుపుతూ ఒక సందేశం పంపారు.

"మీరు సుఖంగా ఉండాలని కాంక్షిస్తూ, మీ ప్రజలను, దేశాన్ని యిదే విధంగా బహుకాలం సేవిస్తూ ఉండగలరని ఆశిస్తున్నాను. అభినందనములు" అని శ్రీ నెహ్రూ యింగులో పేర్కొన్నారు.

దక్షిణ ట్యూనీషియాలో తిరిగి పోరాటం

ట్యూనిస్, మే 25: దక్షిణ ట్యూనీషియాలో ఫ్రెంచి బలాలమధ్య, ట్యూనీషియా సైన్యాలమధ్య గత రాత్రి, ఈ రోజు పోరాటం సాగుతూనేవుంది. ఈ పోరాటంలో నీరుగు ఫ్రెంచి సైనికులు మరణించారు. 20 మంది గాయపడ్డారు.

రేగుడ ప్రాంతంలో ఈ పోరాటం ప్రారంభమైంది. రాత్రి అంతా సాగింది. ఇంకా సాగుతూనేవుంది.

కార్సికాలో తిరుగుబాటు

ప్రభుత్వ కార్యాలయాల ఆక్రమణ: ప్రజారక్షణ సంఘం ఏర్పాటు

ఫ్రాన్సులోగూడా తిరుగుబాటు భయం వున్నట్లు ఫ్లింలీ ప్రకటన

పారిస్, మే 24: కార్సికాలో డిగాలీ పక్షంవారు తిరుగుబాటు ప్రారంభించారు. వీరు ఆయాచ్చోలో కార్యాలయాలను ఆక్రమించుకొని ప్రజారక్షణసంఘాన్ని ఏర్పాటు చేశారు.

కార్సికాలో ఈ పని జరిగినట్లు ఫ్రెంచి ఆంతరంగికశాఖవారి ప్రకటనం చేశారు. వీరి ప్రకటనలో ఇల్లా వుంది: ఇవ్వాళ్ళ సాయంత్రం 6 గంటలకు ఆయాచ్చోలో ప్రదర్శనలు, ఊరేగింపులు జరిగాయి. ప్రదర్శకులు జిల్లా అధికారి కార్యాలయాలమీద దాడి చేశారు. ఆక్రమించుకున్నారు. ఆ తర్వాత వెంటనే ప్రజారక్షణ సంఘం ఏర్పాటయింది. ఆ సంఘం సమావేశంకూడా ఆ కార్యాలయాలలో జరిగింది.

ఆయాచ్చోలో రాకపోకలన్నీ ఇప్పుడు తెగిపోయినాయి. తంతి తపాలా సౌకర్యాలు గూడా లేవు. బసీయాతో మాత్రం కొంతకాలం పాటు కొనసాగాయి. ఆతర్వాత అవి గూడా ఆగిపోయినాయి.

ఫ్రెంచి ఆంతరంగికశాఖ ప్రకటన ప్రకారం కార్సికా, ఫ్రాన్సుల మధ్య తంతితపాలా సౌకర్యాలన్నీ స్తంభించిపోయినాయి.

ఫ్రెంచి మంత్రిమండలి ఈ రాత్రి 12 గంటలదాకా ఈ వ్యవహారాన్ని గూర్చి చర్చించింది. ఈ సమావేశం అనంతరం ఒక మంత్రి పత్రికా విలేకరులతో మాటాడుతూ, సోమవారం వాడు పార్లమెంటు అత్యవసర సమావేశం జరుగుతుందని చెప్పారు.

కార్సికాలో ప్రారంభమైన యీ గాలిషు ఉద్యమాన్ని ప్రభుత్వము తిరుగుబాటుగా ప్రకటిస్తుందని అభిజ్ఞులు భావిస్తున్నారు.

ఫ్రెంచి పార్లమెంటు సభ్యుడయిన శ్రీ సాన్డ్రవ్ యాన్లు నిన్న కార్సికాకు బయలు దేరి వెళ్లారు. ప్రభుత్వం ఇప్పుడు ఆయనకు పార్లమెంటు సభ్యులకుండే సౌకర్యాలు లేకుండా చేస్తుందనికూడా ఈ వర్గాలవారు పేర్కొంటున్నారు.

మంత్రిమండలి సమావేశం ప్రారంభము కాబోయే ముందు ఫ్రెంచి ఆంతరంగిక శాఖామంత్రి శ్రీ మోచ్, శ్రీ జాక్వెస్ ఫ్రాన్సువాయ్, శ్రీ ఫ్రాంస్వాజాకోబిలను పిలిచి మాట్లాడారు. వీరిద్దరు కార్సికానుంచి ఫ్రెంచి పార్లమెంటుకు ఎన్నిక అయి వచ్చిన సభ్యులు.

మంత్రిమండలి సమావేశం ముగిసిన తర్వాత శ్రీ మోచ్, ఫ్రెంచి రక్షకభట ప్రధానాధికారి శ్రీ పెన్, పారిస్ కొత్వాలు శ్రీ పాపోలను వెంటపెట్టుకొని, తన కార్యాలయానికి బయలుదేరి వెళ్లారు. ఈ రాత్రంతా వీరు అక్కడే గడుపుతారని తెలుస్తోంది.

కార్సికాలో తిరుగుబాటునుగూర్చి విచారణ ప్రారంభిమైంది. అక్కడివర్తమాన ప్రజారక్షణసంఘం మాటలు విన వద్దని కార్సికా అధికారులకు ఉత్తర్వులు వెళ్ళాయి.

ఇప్పుడిప్పుడు వస్తున్న వార్తలనుబట్టి ఆయాచ్చో ప్రజారక్షణసంఘానికి శ్రీ యార్లీయే అధ్యక్షుడుగా ఎన్నికఅయినట్లు తెలుస్తోంది. కార్సికా, కొర్సికా పటణాలలోకూడా ప్రజారక్షణసంఘాలు ఏర్పడ్డట్లు తెలుస్తోంది.

ఇప్పుడు గాలిషు ప్రదర్శకులుఆక్రమించుకున్న ఆయాచ్చో పటణం కార్సికా రాజధాని. (నెపోలియన్ బోనపార్టీ జన్మస్థలం) దిన్ని ఆక్రమించుకొనడంలో వీరికి కొర్సికాలోవున్న ఫ్రెంచి గాలిషుమ్మటంబలాలు సహాయంచేసినట్లు తెలియవస్తోంది.

సాన్‌లో రాన్‌గువారీలో వున్న కొంత పోలీసుబలాన్ని కార్సికాకు ఉరికిస్తున్నట్లుగూడా వార్తలు వస్తున్నాయి. నీస్ హార్బరులోవున్న ఓడలు, రాకపోకలు బందవటంవల్ల ఆగిపోయినాయి.

కార్సికాతో సంబంధాలు తెగిపోయేముందు వచ్చిన వార్తలనుబట్టి క్లాని వద్దున్న ఫ్రెంచిగాలి సమ్మటంబలాలు బాస్టియాను ఆక్రమించుకోడానికి పోతున్నట్లు తెలుస్తోంది.

కార్సికా పరిస్థితులను గురించి ప్రధాన మంత్రి ఫ్లింలీ రేడియోలో మాటాడారు. ఆయన తన అభిప్రాయాలు అభిద్రోహులు మన అందర్నీ అంతర్యుద్ధి జ్వాలల్లో నుంచి వేయడానికి పనిచేస్తున్నారు. కార్సికాలో అధికార కార్యాలయాలను, వాటి శాఖలను మామూలుపౌరులు సైనికులు ఆక్రమించుకొని, తామే న్యాయసిద్ధమైన అధికారులమైనట్లు వ్యవహరిస్తున్నారు. ఫ్రాన్సులోగూడా పరిస్థితిఅంతా ఇదే విధంగావుంది. ఇప్పుడు ఏర్పడుతున్న ప్రజారక్షణ సంఘాలన్నీ ఆక్రమ సంఘాలు. వీటి మాటను పాటించవద్దని పౌరాధికారులకు, సైనికాధికారులకు ఈ తర్వాత జారీచేశాము. కార్సికాలో ఈ తిరుగుబాటులో పాలొన్న అందరిని ప్రభుత్వం గట్టిగా శిక్షిస్తుంది. ఆల్జీరియాలో గోలకు ఒక అర్థం వుంది. కార్సికా తిరుగుబాటుకు అర్థంలేదు. అందువల్ల ఈ తిరుగుబాటంతా, ఫ్రెంచి రిపబ్లిక్‌ను కూలత్రోయడానికి ప్రారంభం అయినట్లు వ్యక్తం అవుతోంది. దేశం ఎదుర్కొంటున్న ఈ కష్టసమయంలో ప్రజలంతా ప్రభుత్వాన్ని బలపరచాలి. రిపబ్లిక్‌ను రక్షించుకోవాలి. రిపబ్లిక్‌ను ప్రభుత్వం వల్లనే, రిపబ్లిక్ ధర్మం సురక్షితం అవుతుంది."

రాత్రి మంత్రిమండలి సమావేశం ముగిసిన వెంటనే శ్రీ ఫ్లింలీ మాట్లాడారు.

(3 వ పేజీ చూడుడు)

త్వరపడండి.... మీ ఆరోగ్య సౌభాగ్యానికి

యింటిలో అన్ని వంటలకు శ్రేష్టమైన.

TGL

ప్రఖ్యాతమైన రిఫైనరీ నూనెనే వాడండి.

ఒక టిన్నుకు ఒక పెన్సిల్
ఉచితము...ఉచితము...ఉచితము.

మీకు కావలసిన పైనరకు యీ క్రింద డీలర్లవద్ద పొందవచ్చును

బెంగుళూరు :	బచ్చు రామయ్యశెట్టి అండు సన్సు.
బళ్లారి	టి. టి. లక్ష్మయ్య పర్వతవారాయణ.
విజయనగరం :	శర్మా అండ్ కంపెని.
కృష్ణాజిల్లా	కమలపుడి వేంకటేశ్వరరావు.
తూ. గోదావరిజిల్లా	దుగ్గి వెంకటప్పయ్య.
కర్నూలు :	జగన్నాథ కమర్షియల్ స్టోర్స్.
నంద్యాల :	మీసం సుబ్రహ్మణ్యం శెట్టి.
గుంటూరు.	ఎస్. పోతరాజప్ప.
ఆదోని :	అంట్లి సిద్దప్ప అండ్ సన్.

N. V. K. R.

అగ్రికల్చరల్ కాలేజి
బాపట్ల. ఆంధ్రప్రదేశ్
వ్యవసాయంలో ప్రీ ప్రొఫెషనల్ కోర్సు

బాపట్ల, అగ్రికల్చరల్ కాలేజీలో వ్యవసాయమునందు ప్రీ ప్రొఫెషనల్ కోర్సులు 1958 జూలై 1 వ తేదీనుండి ప్రారంభమగును. ఈ కోర్సులు ఆంధ్ర యూనివర్శిటీలోని కొన్ని ప్రత్యేకంగా ఎన్నుకొనబడిన అఫిలియేటెడ్ కాలేజీలలో బోధింపబడును. ఈ కోర్సులో చేరగోరు అభ్యర్థులు, ప్రిన్సిపాల్, అగ్రికల్చరల్ కాలేజి, బాపట్ల వారికి 16-6-58 తేదీనగాని లేక అంతకు ముందుగా గాని చేరగలట్లు నిర్ణయించిన ఫారములో దరఖాస్తులు పంపవలెను. దరఖాస్తు ఫారములు కావలసినవారు 0.75 నయా పై ఎం. ఓ. ద్వారా ప్రిన్సిపాల్ అగ్రికల్చరల్ కాలేజి బాపట్లవారికి పంపి, పొందవచ్చును. పోస్టు బిళ్లలు అంగీకరింపబడవు.

ప్రిన్సిపాల్.
అగ్రికల్చరల్ కాలేజి, బాపట్ల.

అగ్రికల్చరల్ కాలేజి, బాపట్ల.
ఆంధ్రప్రదేశ్.

బాపట్ల, అగ్రికల్చరల్ కాలేజి, 1958 జూలై 1 వ తేదీనుండి తెరవబడును. ఇందులో ఆ తేదీనుండి ఆంధ్ర యూనివర్శిటీ బి. ఎస్ సి. అగ్రికల్చరల్ కోర్సు మొదటి సంవత్సరం ప్రారంభింపబడును.

బి. ఎస్ సి. అగ్రికల్చరల్ మొదటి సంవత్సరం కోర్సులో ప్రవేశింపగోరువారు నిర్ణయించిన ఫారములో దరఖాస్తులు 16-6-58 తేదీనగాని లేక అంతకు ముందుగా గాని చేరగలట్లు బాపట్ల, అగ్రికల్చరల్ కాలేజి. ప్రిన్సిపాల్ గారికి పంపవలెను. పెట్టు 1 టికి రు. 1-25 నయా పై॥ వంతున మనియార్డరు ద్వారా ప్రిన్సిపాల్, అగ్రికల్చరల్ కాలేజి, బాపట్ల వారికి చెల్లించి, దరఖాస్తుఫారములు, ప్రాస్పెక్టస్ ఫారములు తెప్పించుకొనవచ్చును. పోస్టు చీట్లు అంగీకరింపబడవు.

ప్రిన్సిపాల్,
అగ్రికల్చరల్ కాలేజి, బాపట్ల.

భీమవరం మునిసిపాలిటీ
టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన పనులకు మునిసిపల్ కమిషనరుగారిచేగాని, ఆయన అధికారం పొందిన మరియొకరిచేగాని, సీలు వేసిన టెండర్లు 6-6-58 తేదీన సా॥ 4 గం॥ల వరకు దాఖలు చేసికొనబడి, అదే దినము సా॥ 4.15 గంటలకు వారి ఆఫీసులో తెరువబడును. టెండరు నోటీసు స్పెసిఫికేషన్‌లు కావలసినవారు సెట్టు 1 రు 1/- వంతున మునిసిపల్ ఖజానాలో చెలించి పొందవచ్చును. 6 వ అయిటమునకు మాత్రము దరఖాస్తు చేసినవారికి ఉచితముగా ఫారములు యివ్వబడును.

వరుస నెం.	పనిపేరు	ఎస్టిమేటు మొత్తం	బయానా మొత్తం
		రు.	రు.
1.	శివరావుపేటలోని ఆనకొండేరు కాల్వమీదా కల్వర్టు కట్టుట	4650	233
2.	వర్నాపూరు-భీమవరం రోడ్డు మరామతులు	2800	140
3.	అబ్బన్న గారివీధి మరామతులు	2200	110
4.	క్లార్క్స్ రోడ్డువరకు పనుపులేటివారి వీధికి క్రిటోడి థిక్స్ సర్ఫేసింగ్	4000	200
5.	8 వ వార్డు, ఆంజనేయపురంలోని కక్కుసు నకు మేసనరీ గోడలు కట్టుట	2350	118
6.	సైంటిఫిక్ పరికరములు, డ్రాయింగు పరికరములు, డ్రాయింగు సేమనరీ పబ్లిక్ వర్క్సు సెక్షనుకు సప్లయి చేయుట	700	35
7.	ఎడ్వర్టుటాంకు, ఉత్తరం గట్టుమీద పంపు హౌస్, సక్షన్ నుయ్యికట్టుట	9970	500

భీమవరం,
20-5-58.

కే. రామనాథం,
కమిషనరు.

ఆంధ్రప్రదేశ్ చిట్ టెండరు నోటీసు
[టెండర్లు తిరిగి పిలుచుట]

విజాయవాడ జిల్లాలో హైదరాబాద్-బాంబేడ్-అశోలా రోడ్డులో మైలు 103 నుండి 117 వరకు రోడ్డుపై దుమ్ములేవకుండా పనిచేయించుటకై 6-6-1958 సాయంత్రం 8 గంటలవరకు మెదక్ సర్కిల్ పి.డబ్ల్యు.డి. సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే, రిజిస్టరైన కంట్రాక్టర్లు, ప్రసిద్ధిపొందిన సంస్థలవద్దనుండి సీలు వేయబడిన టెండరు స్వీకరించబడును. అదే రోజు సాయంత్రం 8-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరుదార్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతింపబడుదురు.

వరుస నెం.	వివరాలు	వర్తన
1.	కంట్రాక్టు పద్ధతి	పూర్తి కంట్రాక్టు
2.	బయానా ధనం	రు. 5660
3.	అగ్రిమెంటుబాండు వ్రాయు సమయంలో చెల్లింప వలసిన సెక్యూరిటీ ధరావత్తు	రు. 5660
4.	పని పూర్తిచేయవలసిన కాలపరిమితి	ఒక సంవత్సరం

ప్లానులు, స్పెసిఫికేషన్లుతో సహా టెండరు పత్రములు దిగువ సంతకంచేసిన అధికారి కార్యాలయమునుండి సెట్టు 1 కి అమ్మకం పన్నుతో సహా రు. 15-00లు చెల్లించి 28-5-1958 నుండి 5-6-1958 వరకు ఆఫీసు పనిచేయు ఏ రోజునైనా పొందవచ్చును.

మహమ్మద్ ఉస్మాన్,
సూపరింటెండింగ్ ఇంజనీర్. పి.డబ్ల్యు.డి. మెదక్ సర్కిల్,
హెడ్ క్వార్టర్స్, హైదరాబాద్.

హిందూమత ధర్మాదాయసంస్థల కమిషనరువారి పరిపాలనశాఖ
కార్యాలయము, హైదరాబాదు.

దరఖాస్తు నోటీసు నెం. 11/58 తేది 19-5-1958.

1951, మద్రాసు హెచ్. ఆర్. అండ్ సి. ఇ ఆక్టు 19, సెక్షన్ 29 (1) లోని నిబంధనల ప్రకారం చిత్తూరుజిల్లా చంద్రగిరితాలూకా, మాదిపాకం గ్రామంలో తిరుపతిలోని తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రత్యేక ఎండోమెంటుకు చెందిన భూమి, విక్రయమునకై నోటీసు:

చిత్తూరుజిల్లా, చంద్రగిరి తాలూకా, మాదిపాక గ్రామంలో తిరుపతిలోని తిరుమలై తిరుపతి దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, పై దేవస్థానములకు చెంది, యీ క్రింది షెడ్యూలులో పూర్తిగా వివరింపబడిన భూమిని, బహిరంగ వేలములో విక్రయించుటకు ఉత్తరువులు కోరియున్నారు. గాన, యీ విషయములో ఆసక్తి గలవారు తమకు గల ఆక్షేపణలు లేక సలహాలను వ్రాతిమూలకముగా 19-6-1958 తేదీలోగా కమిషనరువారి కార్యాలయమునకు చేరునట్లు పంపగోరడమైనది.

హైదరాబాద్, హిమయత్ నగరి నందలి కమిషనరువారి కార్యాలయములో 19-6-58 తేదీ మధ్యాహ్నం 2 గంటలకు కమిషనరు వారిచే విచారణ జరుపబడును.

షెడ్యూలు

(ఎ) జరుపదలచిన వ్యవహారముయొక్క వివరము:-భూమిని బహిరంగ వేలములో విక్రయించుట.

(బి) పై వ్యవహారమునకు చెందిన ఆస్తికి సరియైన వివరములు—సర్వే నెంబరు, విస్తీర్ణము, హద్దులు, మునిసిపాలిటీలు, మద్రాసు సిటీ హద్దులలో ఆస్తులు వున్నయెడల,—వారు నెంబరు, ఇంటి నెంబరు.

గ్రామం పేరు, తాలూకా, జిల్లా. పట్టా నెం. 881 విస్తీర్ణం
చిత్తూరుజిల్లా, చంద్రగిరి తాలూకా, సర్వే నెం. 8 00-14 కాణి
మాదిపాకం గ్రామం, పరంగిమలై పోస్టు

(సి) ఈ వ్యవహారమునకు చెందిన భూమిమీద గల తనఖాలు కౌలుటు విగైరాలు-లేవు.

పై వ్యవహారం అమ్మకమైనచో రాగల మొత్తము రు. 150.

పి. లక్ష్మయ్య, కమిషనరు.

భారత సైనికదళాల విన్యాస పదర్శన

జనరల్ తిమ్మయ్య ప్రశంస

న్యూఢిల్లీ, మే 24: భారతీయ సైనికదళాల విన్యాస ప్రదర్శనలు పంజాబ్‌లో ఇటీవల అద్భుతంగా జరిగాయి. ఈ విన్యాసాలను "దాబా" విన్యాసాలు అని పిలిచారు. కొన్ని నిముషాలలో నిర్మించిన ఒకపాంటూన్ వంతెనపై సాయుధశకటాలు, ట్యాంకులు, శిక్షుణులు, నిరాటంకంగా సాగిపోయాయి.

ఎంతో క్రమించి చక్కని విన్యాసం ప్రదర్శించిన ఈ సందర్భం మరువరానిదని సైనికదళాల ప్రధానాధికారి జనరల్ కె. యస్. తిమ్మయ్య ఇంజనీరితో అన్నారు. మొదట పదాతిదళం ఈ వంతెనను దాటింది. వారి వెనుక రకరకాలతేలిక, భారీ, శకటాలు నడిచాయి. "శత్రువులను" ధైర్యంగా ఎదుర్కొనడమేగాక ప్రతికూల వాతావరణాన్ని కూడా నేర్పుగా ఎదుర్కొని విజయవంతంగా మరలివచ్చాయి. రెండువారాలపాటు ఈ విన్యాసాలు జరిగాయి. వీటిని చూసున్న ఒక ముదుసలి రైతు "అబ్బో! ఇది చాలా బ్రహ్మాండమైన ప్రదర్శనే" అని ఆశ్చర్యపడాడు. దళాలను ఎంతో అభినందించాడు. "ఏమైంది యుద్ధంకి గలిచారా?" అని ఒక ఉద్యోగిని అడిగాడు. "గెలవకే!" అని విజయగర్వంతో ఆ ఉద్యోగి జవాబిచ్చాడు. సైనికులుగాని ఉద్యోగులు గాని, నిద్రపోటూ ఎవరికీ పరిచారేదు.

ఇక ఆ ప్రాంతంలో పాలుపంచిన సహకారం ప్రశంసింపదగినది. ఎంతో క్రమశిక్షణతో ప్రవర్తించారు. ఎయిర్ కమొడోర్ అర్జన్‌సింగ్ ఆధ్వర్యాన వైమానికదళం చూపిన ప్రతిభా విశేషాలు ఈ ప్రదర్శనకు మరింత శోభను చేకూర్చాయి. "పుష్పకమిసుమ్న" పదాతి దళాలకు ఈ వైమానిక దళం ఎంతో తోడ్పడింది. "శత్రుసంహారాల" ఛాయా చిత్రాలను ప్రత్యేకంగా ఒక దళం సేకరించగలిగింది.

గార్బాదళం శత వార్షికోత్సవాలు

న్యూఢిల్లీ, మే 24: బిదవ గూర్ఖా రైఫిల్స్ (సరిహద్దు దళం.) శతవార్షికోత్సవాలు మూడురోజులపాటు ఇటీవల డెహ్రాడూన్‌లో జరిగాయి. దేశం నలుమూలలనుంచీ 100 మంది ఉద్యోగులు, 2 వేలమంది ఇతరులు, నేపాల్ నుంచి 800 మంది పింఛన్‌దారులు వచ్చారు. సంప్రదాయానుసారం 100 మేకలను ఒక దున్నపోతును బలి ఇచ్చారు. సుమారు 90 సంవత్సరాల పాటు ఈ దళం ఆ బ్యాటాలియనుకు స్థావరంగా చేసుకుని పూనాసోపేటుల, ధీరులు అయిన పఠాన్‌లతో, కొండజాతులతో పోరాడింది. అతి దుర్భరమైన పరిస్థితులలో ఈదళం సైనికులు, ఉద్యోగులు, అసమాన ధైర్యసాహసాలతో పోరాడారు.

1857 మే 22 న అబ్బోటాబాదులో మేజరు హెచ్. యస్. యం. బోర్న్‌సర్ గన్ ఈ దళాన్ని ఏర్పాటు చేశారు. అప్పుడు దీనిని "పంజాబ్ ఇర్రెగ్యులర్ ఫోర్స్" అని పిలిచేవారు. లార్డ్ కిచనర్ ప్రధాన సేనాని కాగానే దీనిని దళ్లుగా చేశారు. కాని తరువాతి జరిగిన కృషి ఫలితంగా దీనికి "పరిపూర్ణ దళం" అంటూ ఒకటి ఏర్పరచారు. 1860 లో మొదటిసారిగా ఈ దళం రంగంలోకి దిగింది. 1877 లో ఆఫ్ఘనిస్థాన్‌లో ఒక ముఖ్య స్థావరంగా సంపోరాడింది ఈ పోరాటచిత్రాలను భారతీయ సైనిక ప్రదర్శనశాలలో చూడవచ్చు. ఈ యుద్ధంలో మొదటి విక్టోరియా క్రాస్‌ను సాధించింది. కెప్టెన్ జి. బర్ లార్డ్ రాబర్ ఈ దళానికి మొదటి కర్నల్. ఇప్పటికి ఆయన స్మారకార్థం ప్రతి సైనికుడు "టోస్ట్" ప్రతిపాదిస్తాడు.

ప్రథమ ప్రపంచ సంగ్రామంలో మూడవ ప్రతిభకు ప్రశంసగా ఈ దళానికి "రాయల్" అనే బిరుదు 1921లో ప్రసాదించారు. అప్పటినుంచి కుడి భుజంపై ప్రతిసభ్యుడు సగర్వంగా ఒక ఎర్రని పతకాన్ని ధరిస్తాడు. ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో ఈ దళం ఇరాక్, ఇరాన్, ఇటలీ, బర్మా, సయాం, మలయాలలో పోరాడింది. సైన్యంలో ఏ దళానికి కూడా ఈ దళానికి వచ్చినన్ని పతకాలు లభించలేదు. మరో నలుగురికి (ఇందులో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు) విక్టోరియా క్రాస్ లభించింది.

స్వాతంత్ర్యం సిద్ధించగానే దురాక్రమణదారులు జమ్ము కాశ్మీరును ముట్టడించారు. జనరల్ కె. యస్. తిమ్మయ్య జోజిలా కనుమ వద్ద జయప్రదంగా ఒక దాడిని తిరుగగొట్టారు. గూర్ఖాలు దుర్గమ పర్వత ప్రాంతాలలో సైతం ఎంతో ధైర్యంగా పోరాడగలరని మరో పాఠం విదితమైంది. ఎముకలు కొరికేచలికాలంలో కర్నల్ పాటరాన్ని ఈదళం వశపరుచుకొనగలిగింది. రెండు మహా వీరచక్రాలు, నాలుగు వీరచక్రాలు, రెండు అశోకచక్రాలు, ఈదళం సాధించింది.

యుద్ధరంగంలోనే గాక క్రీడారంగంలోకూడా ఈదళం ఎంతో శ్రద్ధాసక్తులు కలిగివున్నది. గూర్ఖా బ్రిగేడ్‌లో ఫుట్‌బాల్ ఆట ప్రవేశపెట్టింది ఈదళమే. అనేకపార్లు కప్పును గెల్చుకుంది. పిఫర్ కప్పు, నేపాల్ మహారాజా ట్రాఫీ గెలుచుకోగలిగింది.

క్షయం చికిత్సానంతరం పునరుదరణ

ఆంధ్ర పథకంకోసం కేంద్రం నిరక్షణం

న్యూఢిల్లీ, మే 23: క్షయవ్యాధి వచ్చిన వయం అయిపోయిన వారి నిమిత్తం చికిత్సానంతర పునరుద్ధరణ కేంద్రాలను నెలకొల్పడానికి మద్రాసు పశ్చిమ బెంగాలు, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలు రూపొందించిన ప్రతిపాదనలను ఇండియా ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ విషయమై ఆంధ్ర, బొంబాయి ప్రభుత్వాలు పంపే ప్రతిపాదనల కోసం కేంద్రం నిరీక్షిస్తోంది. న్యూఢిల్లీ క్షయవ్యాధి కేంద్రం సహకారంలో న్యూఢిల్లీలో ఒక పునరుద్ధరణ కేంద్రాన్ని నిర్మిస్తున్నారు. దీనికింద పునరావృత్తిం కాని వ్యయం సుమారు. 8 లక్షలు అవుతుందని అందువా ఏటా పునరావృత్తి యయ్యే వ్యయం, 105 లక్షలు ఉంటుంది. ఈ ఖర్చు యావత్తు కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది.

ద్వితీయ ప్రణాళికాకాలంలో 8 పునరుద్ధరణ కేంద్రాలను నెలకొల్పాలని పథకల్పించారు. ఈ పునరుద్ధరణ కేంద్రాలలో క్షయవ్యాధివచ్చి వయం అయిపోయినవారికి జీవనం చూపించడం కోసం చేతివృత్తులను కుటీర పరిశ్రమల కోసం శిక్షణ యివ్వడం జరుగుతుంది. వారికి పరికరాలు ముడిసరుకు కూడా సరఫరా చేస్తారు. వారు తయారుచేసే వస్తువులను సేకరించి వాటిని విక్రయించడానికి ఏర్పాటు జరుగుతాయి. ఈ పథకం కింద మదనపల్లిలోని పునరుద్ధరణ కేంద్రాన్ని అభివృద్ధి పరచడానికి సంకల్పించారు. కేంద్ర ప్రభుత్వం సహాయంతో రాష్ట్రప్రభుత్వాలు యీ పథకాన్ని అమలు జరుపుతాయి.

ఇండోనేషియా తిరుగుబాటు ప్రభుత్వం

ఇద్దరి మంత్రుల నిర్బంధం

జకార్తా, మే 23: తిరుగుబాటుదారీ ప్రభుత్వంలోని ఇద్దరు మంత్రులను ఇండోనేషియా ప్రభుత్వదళాలు దక్షిణ సెలిబస్‌లో పట్టుకున్నట్టు అంతారా వార్తాసంస్థ ప్రచురించింది.

అరెస్టు అయిన మంత్రులు: సమాచార మంత్రి లెఫ్టినెంటు కర్నలు సాలేహబేబే మతితాళు మంత్రి మోబ్ తార్ లింతాంగ్.

బందరులో ప్రకాశం పంతులు వర్ధంతి

బందరు, మే 21: ఆంధ్ర రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంత్యుత్సవం నిన్న కృష్ణాజిల్లా పేటలోని "ఆంధ్రకేసరి మందిరం"లో జరిగింది.

సభకు శ్రీ సి. బాలకృష్ణశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పి. లక్ష్మీపతిశాస్త్రి, పి. ఎస్. దేవపతిరావు, వి. సుబ్రహ్మణ్యం, ప్రకాశం పంతులు జీవిత విశేషాలను తెల్పారు. శ్రీ లక్ష్మీపతిశాస్త్రి వందన సమర్పణం చేశారు. (స్వ. వి.)

గాజాలో సైనికదళాల క్రీడోత్సవాలు

న్యూఢిల్లీ, మే 24: గాజా విమానాశ్రయంవద్ద క్రీడోత్సవాలు ఇటీవల వైభవంగా జరిగినవి. ఆటగాండ్రు ఆకర్షణీయంగా విన్యాసాలు చేశారు. భారతీయ వాద్యబృందం ప్రారంభంలో విన్యాసగీతం ఆలాపించింది. కొలంబియా, డెన్మార్క్, భారతదేశం, నార్వే, స్వీడన్, యుగస్లావియా దేశాల సైనికదళాల ఆటగాండ్రు 80 మంది పాల్గొన్నారు. ఇలా పోటీలు జరగడం ఇది రెండవసారి. భారతీయ ఆటగాండ్రు 7 రజతి, 6 కంచు పతకాలు ద్వితీయ, తృతీయ, స్థానాలకు సాధించుకున్నారు. వీరికి పెద్దపోటి స్వీడన్ ఆటగాండ్రది. వీరు 6 బంగారు, 6 రజతి, 4 కంచు పతకాలు సాధించారు. 5 వేల మీటర్ల పందెం మంచి పోటీమీద సాగింది. సార్జంట్ దరణ్ సింగ్ గెలిచాడు. శ్రీమంగారా సింగ్ 5 బంగారు పతకాలను 200, 400, మీటర్ల పందెములలో గెలుచుకున్నాడు.

కర్నల్ ఐ. జె. రిత్యే అధ్యక్షతన కెప్టెన్ గార్డన్ జేవిస్, ఆయన సహచరులు ఆటలకు చక్కని ఏర్పాట్లు చేశారు. హిందీతో సహా ఐదుభాషలలో పోటీలు ప్రసారం చేశారు. జనరల్ బర్న్స్ ఈ పోటీలకు ప్రారంభంచేసి బహుమతులు పంచారు.

* * *

భారతీయ సైనికదళంలోని వైద్య బృందం ఇటీవల రాఫాపద్ద 15 వ వారి కోత్సవం జరుపుకున్నది. రాఫాలోని కెనెడియన్-నార్వేజియన్ ఆస్పత్రిలో ఈ బృందం ఎంతో సహాయపడుతున్నది. న్యూఢిల్లీలోని సైనిక ప్రధాన కార్యస్థానం వైద్యవిభాగం డైరెక్టరు మేజరుజనరల్ బి. యన్. రావు పంపిన సందేశాన్ని మేజరు రామస్వామి చదివారు. దీపకళికాలను పంచిపెట్టారు.

రెండురోజుల ఉత్సవాలు మేజరు రామస్వామి, కెప్టెన్ మహేంద్ర కుమార్, చేసినఆతిథి సత్కారంతో ముగిశాయి. లెఫ్టినెంట్ జనరల్ ఇ. ఎల్ యం. బర్న్స్, కర్నల్ ఐ. జె. రిత్యే, డబ్ల్యు. ఎ. క్యాపిల్లీ, ఆర్. ముర్రే, ప్రభృతి ప్రముఖ సైనిక దళోద్యోగులు అంతా పాల్గొన్నారు.

క్రీడారంగం:

టోక్యోలో మూడవ ఆసియా ఒలింపిక్ క్రీడలు

జపాన్ చక్రవర్తిచే ప్రారంభోత్సవం: 20 దేశాల ఆటగాండ్ర రాక

టోక్యో, మే 24: మూడవ ఆసియా ఒలింపిక్ క్రీడలకు, జపాన్ చక్రవర్తి శ్రీ హిరోహిటో, యువరాణి ప్రారంభోత్సవం జరిపారు.

ఈఉత్సవం ప్రారంభంకావటానికి చాలా ముందుగా సా 80 వేలమంది ప్రేక్షకులు సీడియం వద్దకు వచ్చి చేరారు. 'మూడవ ఆసియా క్రీడలను ప్రారంభిస్తున్నాను' అని చక్రవర్తి అనటంతో నే వద్ద మహాసంలో హర్షధ్వానాలు చెలరేగాయి.

ఈ క్రీడలలో పాల్గొంటున్న 20 దేశాల బావుటాలను యిక్కడ ఎగుర వేశారు. రెండురోజులుగా వర్షాలుపడుతున్నప్పటికీ యివాళ మాత్రం ఆకాశం నిర్మలంగా ఉంది.

ఇరాక్ రాజు, మలయా ప్రధాని, టుంకూ అబ్దుల్ రహమాన్, జపాన్ యువరాజు శ్రీ అకిహిటో వివిధదేశాల రాయబారులు చేటి ఉత్సవానికి వచ్చారు.

క్రీడలు రేపు ఆరంభం అవుతవి.

ఈజట్లు ఒకదానివెంట ఒకటి, వేదికకు అభిముఖంగా సాగిపోయాయి.

యువరాజు శ్రీ అకిహిటో వందనాన్ని స్వీకరించారు.

భారతజట్టు లేత నీలిరంగు చొక్కాలు, తెల్లని పంటాలూలు, నీలిరంగుల తలపాగాలు ధరించి శీఘ్రగమనంతో సాగిపోయారు. స్త్రీలు తెల్లనిచీరలు ధరించారు. హాకీజట్టు నాయకుడు శ్రీ బల్‌బీర్ సింగ్ త్రివర్ణపతాకను పట్టుకొని ముందుకు నడిచారు.

వర్ణక్రమంప్రకారం ఆఫ్ఘనిస్థాన్‌జట్టు పురోభాగంలో ఉండగా మార్చిఫాసు జరిగింది.

చక్రవర్తి యీక్రీడలకు ప్రారంభోత్సవం జరిపిన వెంటనే 5 వేల పావురాలను వదిలారు. 21 సార్లు తుపాకులు పేల్చారు.

మనిలా నగరపాలక సంఘాధ్యక్షుని ప్రతినిధి, ఆసియాక్రీడల సమాఖ్య పతాకను, సమాఖ్య సూచిత అధ్యక్షుడు డాక్టరు ఆజా మాకు సమర్పించారు. క్రిందటిసారి యీ క్రీడలు 1954 లో మనిలాలో జరిగాయి.

ఒలింపిక్ జ్వాలారాధన చేసిన గొరవరు ఓడాఆసే ఆటగానికి దక్కింది.

ఈ పవిత్రజ్వాల, జాన్ 2వ మూడవ ఆసియా ఆటలు ముగిసేవరకు జ్వలిస్తూనే ఉంటుంది.

సెకండరీ విద్యా విధానంలో మార్పులు

మారిన పరిస్థితుల దృష్ట్యా అవసరమని విజ్ఞప్తి

కర్నూలు, మే 23:

సెకండరీ విద్యా విషయిక సంఘం నివేదికప్రకారం మారిన జనకాల పరిస్థితులదృష్ట్యా సెకండరీవిద్యాప్రణాళిక, బోధనావిధానం అన్నీ మారాలని కర్నూలులో నిప్రభుత్వశిక్షణశాలల ప్రధానాచార్యులు శ్రీ కె. ఉమామహేశ్వరరావు నేడు ఒక విద్యావిషయిక గోష్ఠి ప్రారంభించేసూ విజ్ఞప్తిచేశారు. విభిన్నకోర్సులబోధనకు అవకాశాలుండాలని సూచించారు.

సకలార్థ ఉన్నతపాఠశాలల, సెకండరీ పాఠశాలల, నిర్వహణ, సమస్యలగురించి రాష్ట్రంలోని వివిధప్రాంతాల నుంచి 45 మంది ప్రధానోపాధ్యాయులు ఈగోష్ఠిలో పాల్గొన్నారు. శిల్ప, దృశ్య విద్య, గ్రంథాలయాలు, పాఠశాల రికార్డులు, విద్యార్థుల శక్తి సామర్థ్యాల పరీక్ష మొదలైన విషయాలగురించి చర్చలు జరుగుతాయి.

తాడేపల్లిగూడెం మార్కెట్ ధరలు

తాడేపల్లిగూడెం, మే 22: రెండవ పంట గరికపన్నం ధాన్యం మార్కెట్‌లోకి బాగా వస్తోంది. కాని వల్లార్లు ఇంకా కోతలు పూర్తిగాలేదు. కేరళ నుంచి గరికపన్నం, వల్లారు (దాళ్వా) బియ్యానికి, ఉప్పుడు బియ్యానికి మంచి గిరాకీ తగులుతున్నది. కాని వ్యాగన్ల సరఫరా లేదు.

కంట్రోలు ధరకు మించి ధాన్యాన్ని కొనరాదని మిల్లులవారు నిర్ణయించినట్లు శ్రీ చలంచర్ల గుప్తేశ్వర్రావు తెలుపుతున్నారు. ప్రస్తుతం మార్కెట్ ధరలు:

ధాన్యం (పా 166)

వల్లారు (దాళ్వా)	రు. 19-50,-19-75
గరికపన్నం	రు. 21-00,-21-50
అక్కుమట్టు	రు. 22-50
కృష్ణకోటుకలు	రు. 24-50
బంగారుతీగలు	రు. 25-00

బియ్యం (పా 164)
ఎసుమతి ధరలు

అక్కుమట్టు	రు. 86--00
కృష్ణకోటుకలు	రు. 41-00
బంగారుతీగలు	రు. 43-50

ఉప్పుడుబియ్యం (పా 164)

వల్లారు (దాళ్వా)	రు. 33-75
గరికపన్నం	రు. 35-12

లెబనాన్‌లో తిరుగుబాటు

ఆఖరిసారి హెచ్చరించ అధ్యక్షుని నిర్ణయం

బెయిరూట్, మే 24: తిరుగుబాటు దారులు ఇరవైరోజుల గడువు విధించాలని, లేకపోతే పదాతిబలం యుద్ధదర్శలు జరుపుతుందని సైన్యాధ్యక్షుడు జనరల్ ఫువాద్ చీహాబ్ తిరుగుబాటు దారులను ఆఖరిసారి హెచ్చరించాలని లెబనాన్ అధ్యక్షుడు శ్రీ కామిల్లీ చామౌన్ ఈ వేళ నిశ్చయించారు.

ఈఆఖరి హెచ్చరిక విషయంలో తరువాతి అధికారిక ప్రకటన జరుగుతుంది. దానిని రేడియో కేంద్రం ప్రసారం చేయవచ్చు.

అధ్యక్షుడు శ్రీ చామౌన్, సైన్యాధిపతి జనరల్ చీహాబ్ ఈ వేళ సమావేశమైనప్పుడు దేశంలో ఏర్పడిన విషమ పరిస్థితి దక్కబరచడానికి సైన్యానికి విస్తృతమైన అధికారాలు దత్తం చేయడం గురించి వారు చర్చిస్తారని రాజకీయ వర్గాలవారు సూచించారు.

బ్రిటిష్ యుద్ధ విమానం రాక

బ్రిటిష్ విమానబలానికి చెందిన బీవర్ రకం జాణా విమానం ఈ వేళ సైప్రెస్ నుంచి ఇక్కడికి వచ్చినదని బెయిరూట్‌లోని బ్రిటిష్ రాయబార కార్యాలయ ప్రతినిధి నేటిరాత్రి చెప్పారు.

లెబనాన్ ప్రభుత్వం కోరికపై ఆ విమానం ఇక్కడికి వచ్చినదని, బ్రిటిష్ సైనికులను తీసుకొని రాలేదని ఆయన వివరించారు.

బ్రిటిష్ విమానం లెబనాన్‌కు యుద్ధ పరికరాలు అందజేసినట్లు వచ్చిన వార్తలపై వ్యాఖ్యానించడానికి ఆయన నిరాకరించారు.

బ్రిటిష్ రవాణా విమానాలు తూర్పు లెబనాన్‌లోని రాయల్ విమాన శిబిరంలో బ్రిటిష్ సైనికులను దింపినట్లు వదంతులు వ్యాపిస్తున్నవి. అవి నిరాధారమైన వదంతులని లెబనాన్ సైన్యాధికారుల ప్రతినిధి చెప్పారు.

క్రిందటి 24 గంటల్లో బ్రిటిష్ సైనికులు లెబనాన్ చేరుకొన్నారట.

ఈవార్తలలో నిజమేమీ లేదని బ్రిటిష్ యుద్ధకార్యాలయ ప్రతినిధి లండన్‌లో చెప్పారు. "ఆ ప్రాంతానికి బ్రిటిష్ సైనికులు వెళ్ళినసంగతి మాకు తెలియ"దని కూడా ఆయన చెప్పారు.

సైప్రస్‌లో బ్రిటిష్ సైన్యాలు సన్నద్ధం

నికోసియా, మే 24: లెబనాన్‌లో పరిస్థితి విషమించే సందర్భంలో వెంటనే అక్కడికి బయల్దేరడానికి సైప్రస్‌లో బ్రిటిష్ సైనికదళాలు సంసిద్ధంగా ఉన్నవని ఇక్కడి బ్రిటిష్ సైన్యాధికారుల ప్రతినిధి నేటిరాత్రి పేర్కొన్నారు.

బ్రిటిష్ రవాణా విమానాల్లో బ్రిటిష్ సైనికులు ఇదివరకే లెబనాన్ చేరుకొన్నట్లు వచ్చిన వార్తలను ఆయన ఖండించారు.

బ్రిటిష్ రవాణా విమానాలు తూర్పు లెబనాన్‌లోని రాయల్ విమాన శిబిరంలో బ్రిటిష్ సైనికులను దింపినట్లు వదంతులు వ్యాపిస్తున్నవి. అవి నిరాధారమైన వదంతులని లెబనాన్ సైన్యాధికారుల ప్రతినిధి చెప్పారు.

క్రిందటి 24 గంటల్లో బ్రిటిష్ సైనికులు లెబనాన్ చేరుకొన్నారట.

ఈవార్తలలో నిజమేమీ లేదని బ్రిటిష్ యుద్ధకార్యాలయ ప్రతినిధి లండన్‌లో చెప్పారు. "ఆ ప్రాంతానికి బ్రిటిష్ సైనికులు వెళ్ళినసంగతి మాకు తెలియ"దని కూడా ఆయన చెప్పారు.

బెయిరూట్‌పై దాడి?

కెయిరో, మే 24: దక్షిణ లెబనాన్ ప్రజలు 48 గంటలలో లెబనాన్ రాజధాని బెయిరూట్‌పై దండయాత్ర ప్రారంభించడానికి సిద్ధమయినట్టు మధ్యప్రాచ్య వార్తా సంస్థ ఈ వేళ ప్రకటించింది.

దక్షిణ ప్రాంతానికి శ్రీ అహ్మద్ ఎల్ అస్సాద్ నాయకుడని, ఆయన 10,000 మంది దొంగలను ఈ దండయాత్ర కోరకు సమీకరించారని మధ్యప్రాచ్య వార్తా సంస్థ వివరించినది. ఈ వ్యవస్థకు సైనిక దళం ఆయుధాలతో సుసజ్జితమై ఉన్నది.

వారు వివిధ ప్రధాన కేంద్రాలలో సంసిద్ధంగా ఉన్నారు. దండయాత్ర ప్రారంభించే ముందు మరి 30,000 మంది స్వచ్ఛంద సైనికులను సమీకరించడానికి శ్రీ అస్సాద్ దక్షిణప్రాంతంలో పర్యటిస్తున్నారు.

బుధవారం భద్రతా మండలి చర్చ

న్యూయార్క్, మే 24: లెబనాన్ ఆంతరంగిక వ్యవహారాల్లో పరోక్షంగా అరబ్ రిపబ్లిక్ జోక్యంగురించి లెబనాన్ చేసిన ఫిర్యాదు పరిశీలించే నిమిత్తం భద్రతామండలి బుధవారం అత్యవసరంగా సమావేశం అవుతుందని నేడు ఇక్కడ అధికార రీత్యా ప్రకటించారు.

సంపాదకునకు లేఖలు

ఎగువసభలో కళాకారులకు స్థానం

ఆర్యా, మనదేశ పరిశ్రమలలో చలనచిత్రనిర్మాణం ప్రముఖస్థానం వహిస్తూవున్నవిషయం అందరకు తెలిసేవున్నదే. పరదేశ పాలకుల ఉపేక్షాభావంవల్ల నిర్మాతలు, పెట్టుబడిదార్లే యీ పరిశ్రమను పోషించి ఉన్నతిస్థానానికి తెచ్చారు. అందుకు వారు అభినందనీయులు. కాని స్వపరిపాలన ప్రారంభమై కొన్నిసంవత్సరాలు గడిచినప్పటికి, పాలకులు యీ పరిశ్రమపై శ్రద్ధ వహించకపోవడం దురదృష్టం. అదే అదనుగా కొందరు పెట్టుబడిదారీ సంస్థ వ్యాపారాన్ని విశృంఖలంగా విజృంభింపజేసే అవకాశాలు యెక్కువయ్యాయి.

కేంద్రప్రభుత్వం ముడిఫిల్ముకో

రాయలసీమ ఉపాధ్యాయ వోటర్లకు

విజ్ఞప్తి

గత ముప్పది సంవత్సరములుగ ఉపాధ్యాయ లోకమునకు నేను చేసిన సేవ, యిక చేయదలచిన పనులు తెమందరికి తెలుపుకొని యున్నాను. మీ అమూల్యమైన ప్రథమ ఓటును నా కొసంగి, నన్ను గెలిపించి, యీ క్లిష్ట సమయములో పాటుబడుటకు అవకాశ మివ్వ ప్రార్థన.

హోసూరు కృష్ణమూర్తి,

మునిసిపల్ హైస్కూలు. కర్నూలు.

ప్రకటన

19-5-1958 తేదీన ఒంగోలు తాలూకా మద్దిపాడు గ్రామ కాపురస్తులు అరి చెంచయ్యగారి కుటుంబ విషయములు యిచ్చిన ప్రకటనకు సవరణగా వారి కుటుంబ విషయములో 1. అరి మాంధాతయ్య, 2. అరి శ్రీరాములు, 3. అరి రాఘవయ్య, 4. బత్తిని శింగరావు, 5. కడియాల సుబ్బారావుగార్లను కమిటీగా ఏర్పాటు చేసుకొని వారికన్సెంటుతో భార్యా భర్తలు కుటుంబ మేనేజిమెంటు చేయుటకు వ్రాతిమూలకముయిన యేర్పాటు చేసుకున్నారు.

(సం) అరి చెంచయ్య,

(సం) అరి లక్ష్మమ్మ.

సర్టిఫైడు రేడియోలాజికల్ అసిస్టంటు (C. R. A.) కోర్సు

(ఆంధ్రప్రదేశము)

ఈ కోర్సు హైదరాబాదులోని ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలోను, విశాఖపట్టణములోని కింగ్ జార్జి ఆసుపత్రిలోను, గుంటూరులోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోను 1-7-58 నుండి నడుపబడును. 18 సంవత్సరములు 25 సంవత్సరములమధ్య వయస్సు గలిగి ఇంటర్మీడియటు పరీక్ష (ఫిజిక్సు, కెమిస్ట్రీ, బయాలజీలతో మేథమేటిక్సు) లో కృతార్థులయినవారు ఈ కోర్సునకు అర్హులు. మొత్తము సీట్లు 15.

ఈ కోర్సులో ప్రవేశించదలచిన వారు నిర్ణయించిన ఫారములలో దరఖాస్తులు 17-6-58 తేదీనిగాని లేక అంతకు ముందుగాని చీఫ్‌గులు గుంటూరు జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంటుగారికి పంపవలెను.

దరఖాస్తుఫారము ఒకటికి 0-50 పై॥ వెల వంతున గుంటూరు జనరలు ఆసుపత్రి సూపరింటెండెంటువారికి మనియార్డరుద్వారాగాని రొఖముగాగాని చెల్లించిన పొందగలరు.

సూపరింటెండెంటు

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి

గుంటూరు

నర్సాపూరు కాలేజీ

నర్సాపూరు, పశ్చిమ గోదావరిజిల్లా వేసవి సెలవులకు తరువాత కాలేజి 1958 జూన్ 19 వ తేదీన ప్రారంభింపబడును ఇందులో యీ క్రింది కోర్సులలో బోధింపబడును.

1. ప్రీ యూనివర్సిటీ:

పార్టు I (ఎ) ఇంగ్లీషు.

(బి) తెలుగు, సంస్కృతం. హిందీ.

పార్టు II (1) లెక్కలు, లాజిక్.

(2) (సెక్షనులు) ఫిజికల్ సైన్సు, బయోలాజికల్ సైన్సు, అగ్రికల్చర్. (ఆప్షన్) వరల్డ్ హిస్టరీ, ఇండియన్ హిస్టరీ, సివిక్సు, ఎకనామిక్సు & జాగ్రఫీ, అకౌంట్సు & కమర్షియల్ నాలెడ్జి.

I బి. ఎ. (ఒల్డ్ రెగులేషన్సు).

పార్టు I: ఇంగ్లీషు.

పార్టు II: తెలుగు, సంస్కృతం, హిందీ.

పార్టు III: మేథమెటిక్స్ ఫిజిక్సు, కెమిస్ట్రీ లేక మేథమేటిక్స్ (సబ్‌సిడియరీ) బాటనీ, జూఆలజీ సబ్‌సిడియరీ ఎకనమిక్స్ హిస్టరీ సబ్‌సిడియర్, హిస్టరీ ఎకనామిక్స్ సబ్‌సిడియరీ.

III బి. ఎ. (మూడుయేండ్ల డిగ్రీ కోర్సు.)

పార్టు I (i) ఇంగ్లీషు.

(ii) తెలుగు, హిందీ, సంస్కృతం.

(iii) సైన్సులలో. జనరల్ ఎడ్యుకేషన్.

పార్టు II మేథమేటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ, జూఆలజీ.

షరా: పార్టు II లో అగ్రికల్చర్ కూడా అనుబంధముగా చేర్చుటకు కోరబడినది. ఈ తీర్మానాలు నిరీక్షిస్తున్నాము.

V బి. కాం (మూడు యేండ్ల డిగ్రీ కోర్సు.) యూనివర్సిటీనుండి ఉత్తర్వులకు యెదురుచూస్తున్నాము.

1958 జూన్ 12 నుండి అడ్మిషన్లు ప్రారంభింపబడును.

0-25 పై॥ వెల స్టాంపులు పిన్ని పాలుకు పంపి, కాలేజి ప్రాస్పెక్టసు ఫారములు, ప్రాస్పెక్టస్ పొందవచ్చును.

ప్రిన్సిపాల్.

శ్రీ నెహ్రూకు కొత్త జీపు కారు

లాహౌల్ లోయలో ఉపయోగార్థం

దండీఘర్, మే 24: శ్రీ నెహ్రూ, జూన్‌లో లాహౌల్ లోయకు వెళ్ళినప్పుడు, అక్కడి పర్వతి సానువులలో ఉపయోగించుకొనుటకోసం, పంజాబ్ ప్రభుత్వం, లాహౌల్‌కు ఒక కొత్త జీపుకారును పంపింది. 14 వేల అడుగుల యెత్తున ఉన్న రోటాంగ్ కనుమ మీదుగా జీపుపోయే రసా లేనందువల్ల, యీ జీపును మనలివద్ద ఏ భాగానికి ఆ భాగం విప్పదీసి, వాటిని లాహౌల్ వైపుకు తీసుకొని వెళ్ళారు మనలి, కుయీ రప్రాంతం కడపటి మజిలీ.

కౌక్సర్ నుంచి, లాహౌల్ లోయకు చెందిన కేలాంగ్ వరకు, జీపు పోవటానికి అనువైన రస్తా వేయటం అప్పుడే పూర్తి అయింది.

కొత్త గ్రామానికి నెహ్రూ పయనం

మనలి (కులూలోయ) మే 24: శ్రీ నెహ్రూ, యీ ఉదయం కొత్త ఆసే గ్రామానికి బయలుదేరివెళ్ళారు. ఈ గ్రామం యిక్కడికి 7 మైళ్ళలో సముద్రమట్టంనుంచి 65 వందల అడుగుల ఎత్తున ఉంది.

శ్రీ నెహ్రూ కొత్తకి బయలుదేరేముందు మేజర్ యస్. యమ్. చావన్‌కు చెందిన పండ్లతోటలను చూచారు. వీరి వెంట శ్రీమతి ఇందిరాగాంధీ, కంగ్రా జిల్లా డిప్యూటీకమిషనర్ శ్రీ యన్. ఖోస్లా, కులూ సబ్ డివిజనల్ ఉద్యోగి శ్రీమతి స్నేహలతాపూరీ ప్రభృతులు ఉన్నారు.

మేజర్ చావన్, శ్రీ నెహ్రూకు తమ తోటలోని వివిధ రకాల మొక్కలు, పండ్లను చూపించారు. ప్రధాని కొన్ని చెర్రీపండ్లను రుచి చూశారు.

తోటలో కొద్ది గంటలుసేపు గడిపిన మీదట శ్రీ నెహ్రూ తిను విశ్రాంతి భవనానికి తిరిగివెళ్ళారు.

ఇంజనీర్లకు మంత్రి హితవు

(1 వ పేజీ తరువాయి)

రహదారిశాఖ ప్రత్యేకత

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ రహదారిశాఖ ప్రధాన ఇంజనీరు శ్రీ దురానీ రహదారిశాఖ ప్రత్యేకతను వివరించారు. అమెరికా, బ్రిటన్, జర్మనీ, రష్యా-ఫ్రాన్సు వంటి అభ్యుదయ దేశాలలో రహదారిశాఖ ప్రధానమైనదనీ, హైవేస్ ఇంజనీరింగ్ నుంచి అభివృద్ధిపొందిన శాస్త్రమనీ అన్నారు.

దేశానికంతకూ సంబంధించి ఒకవిధమైన రహదార్ల నిర్మాణవిధానాన్ని అవలంబించాలన్న సూచనను భారతి రహదార్ల సమావేశం పరిశీలించిందని తెలుపుతూ, ఈ ప్రతిపాదనను ఇంకా పరిశీలించవలసి ఉందన్నారు. ఈ విధానాన్ని ఏర్పాటుచేయడంవల్ల నిజమైన అభివృద్ధిని సాధించడానికి, సంక్షేమ రాజ్యాభివృద్ధికి అవకాశం కలుగుతుందన్నారు.

'రహదారిశాఖ కార్యకలాపాలను తెలంగాణా ప్రాంతాలకుకూడా వర్తింపచేయాలి. ప్రస్తుతం ఈ శాఖ ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్య ఉక్కు, సిమెంటువంటి వస్తువుల కొరత. ఉదాహరణకు చెప్పాలంటే గోతెమి, వస్తువులపై వంతెనలనుగాని, కృష్ణ, తుంగభద్ర వంతెనలనుకాని అవసరమైన ఉక్కును సంపాదించి పూర్తిచేసి, రవాణాలో ప్రతిఏటా ఎంతో పొదుపు చేయవచ్చు" అన్నారాయన.

ద్వితీయ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌కు రహదార్ల కేటాయింపులను కూడా ఆయన వివరించారు. ఆంధ్రప్రాంతానికి ప్రణాళికలో రు 14.4 కోట్లు కేటాయించారు. ఈ వ్యవధిలో 1806 మైళ్ళ గ్రావెల్ రోడ్లు ఏర్పాటుకు 13677 మైళ్ళ రోడ్లను, 223 వంతెనలనుఅభివృద్ధిచేసే అవకాశంకల్పించారు. తెలంగాణాలో 210 మైళ్ళ గ్రావెల్ రోడ్లకు 274 మైళ్ల రోడ్లు అభివృద్ధికి వీలుచూపారు. భద్రాచలంవద్ద గోదావరి పైరు 65½ లక్షలతో కట్టే వంతెనను తెలంగాణా ప్రణాళికలో చేర్చారు. కాని ఈ నిర్మాణానికి కేంద్రంనుండి ఇంకా అనుమతి రాలేదు. పరికరాలకు సంబంధించి ఆంధ్రకు రు 80½ లక్షలు కేటాయించారు. తెలంగాణాలో ప్రతి పనికీ జరిగే ఖర్చులో 2½% ను పరికరాలకు ప్రత్యేకించారు. విజయవాడలోని కేంద్ర కర్మాగారం, రాజమండ్రిలోని అనుబంధ కర్మాగారం, కడపలో కట్టబోయే కర్మాగారం ఆంధ్ర అవసరాలను తీరుస్తాయి. హైదరాబాదులోని కేంద్ర కర్మాగారం తెలంగాణా అవసరాలను తీరుస్తుంది. ఈ ఇంజనీరింగ్ పరిశోధనలో మద్రాసులో గల పదుపాయాలను ద్వితీయ ప్రణాళిక కాలంలో ఉంచాలని సూచించారు.

శ్రీ రామమోహనరావు అభినందనలు తెలిపారు.

అంబా ప్రసాద్ హార్మనీ కచేరీ

హైదరాబాదు, మే 25: ఈ నెల 26 వ శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో సాయంత్రం 6-30 గంటలకు శ్రీ అంబా ప్రసాద్ హార్మనీ కచేరీ చేస్తారు. హారంగదేవ సంగీత పరిషత్తువారు ఈ కచేరీని ఏర్పాటుచేస్తున్నారు.

వార్సా ఒప్పంద రాజ్యాలు

మరింత ఆర్థిక సాన్నిహిత్యం ఏర్పాటు

మాస్కో, మే 25: సోవియట్, తూర్పుయూరప్ రాజ్యాలమధ్యమరింత ఆర్థిక సాన్నిహిత్యాన్ని ఏర్పాటు చేసికొనాలని ఈ రాజ్యాల వాయుకులు నిశ్చయించారని సోవియట్ వార్తా సంస్థ ప్రకటించింది.

ఈ దేశాల కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వాల వాయుకులు గత మంగళవారం నుంచీ ఇక్కడ సమావేశమై ఉన్నారు. ఈ చర్చలు శాలుసు రోజులు జరిగాయి.

ఉత్పత్తి ధరలను తగించేందుకు వీలుగా వీరు ఇంజనీరింగులో ప్రావీణ్యాన్ని సంపాదించాలనికూడా నిశ్చయించారు.

వార్సా ఒప్పందంలోని ఎనిమిది కమ్యూనిస్టు రాజ్యాలూ నేడు ఒక పెద్ద పత్రంపై క్రెమిన్‌లో సంతకాలు చేశాయి.

రష్యా తిరుపువ ప్రధాని శ్రీకృష్చేవ్ సంతకం చేశారు. అల్బేనియా, జెకోస్లావేకియా, బల్గేరియా, రుమేనియా, పోలండు, తూర్పు జర్మనీ. హంగరీ ప్రదానులు, హంగరీ ప్రధాని రావందున ఆ దేశ కమ్యూనిస్టుపార్టీ కాయకుడు శ్రీ కాదార్ ఈ పత్రంపై సంతకాలు చేశారు.

ఇంజనీరింగు విద్యలో ఉన్నతశిక్షణ

60 మందిని అమెరికాకు పంపాలని నిర్ణయం

న్యూఢిల్లీ, మే 24: సాంకేతిక విజ్ఞానంలోనూ, ఇంజనీరింగు విద్యలోనూ అత్యుత్తమంగా శిక్షణ పొందిన అరవై మంది భారతీయులను అమెరికా సాంకేతిక సహాయపథకంక్రింద అమెరికా విశ్వవిద్యాలయంలోనూ, పరిశోధనా సంస్థలలోనూ ఉన్నత శిక్షణ పొందే నిమిత్తం అమెరికాకు పంపాలని భారతప్రభుత్వం తలపెట్టిందని కేంద్ర శాస్త్రపరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాలశాఖ నేడొక అధికార ప్రకటన చేసింది.

శిక్షణ కాలం ఒక సంవత్సరం. శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులు దేశంలోని ఒక సాంకేతిక విజ్ఞానసంస్థలో అధ్యాపకులుగా చేరాలి.

ఇంజనీరింగు విద్య, లేదా సాంకేతిక విజ్ఞానంలో అభ్యర్థులు కనీసం ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై పట్టభద్రులై ఉండాలి. పరిశ్రమలోగాని, పరిశోధనా రంగంలోగానీ, అధ్యాపక వృత్తిలోగానీ, ప్రభుత్వ శాఖలోగానీ దాదాపు ఒక ఏడాది అనుభవంఉండడం వాంఛనీయం. అభ్యర్థుల వయస్సు 30 ఏళ్లకు మించరాదు.

ఇందుకు సంబంధించిన ఇతర వివరాలను, దరఖాస్తు ఫారాలను క్రింది చిరునామాకు వ్రాసి తెప్పించుకోవచ్చును.

"అసిస్టెంట్ ఎడ్యుకేషనల్ ఎడ్వైజర్, టెక్నికల్ ఎడ్యుకేషన్ డివిజన్, మినిస్ట్రీ ఆఫ్ సెంటిఫిక్ రిసర్చ్ అండ్ కల్చరల్ ఎఫైర్స్, భారతప్రభుత్వం, న్యూఢిల్లీ."

ఈ పథకంక్రింద శిక్షణపొందగోరే అభ్యర్థులు నిర్దిష్టఫారాలలో రెండేసి దరఖాస్తులను పై చిరునామాకు 1958 జూన్ 15 వ తేదీలోగా అందేటట్లు పంపాలి.

తీర్మానాలను కార్యరూపంలో పెట్టండి

అభివృద్ధిశాఖ ఉద్యోగులకు డే సలహా

మాంట్ ఆబూ, మే 24: ఇక్కడ చేసిన తీర్మానాలను, నిర్ణయాలను వారి వారి ప్రాంతాలలో కార్యరూపంలో పెట్టాలని అభివృద్ధి శాఖోద్యోగులకు కేంద్ర సమాజసేవా శాఖా మంత్రి శ్రీ యస్. కె. డే సలహా ఇచ్చారు. ప్రజల అనధికార సంస్థల సహాయంతో ఈ పనికి పూనుకోవలసిందని ఆయన సూచించారు.

ఈ సమావేశంలో చేసిన నిర్ణయాలను గురించి తమ రాష్ట్రాలలోని వివిధ శాఖల అధిపతులతో సంప్రదించి, వీటిని త్వరలో అమలు చేయాలన్నారు.

అభివృద్ధి కేంద్ర సంఘాలను తక్షణమే సమావేశపరచి, ఈ సమావేశంలో చర్చించిన అంశాలను వారు పరిశీలించడం ముఖ్యమన్నారు.

అమెరికాకు శ్రీ రాజలింగం ప్రయాణం

హైదరాబాద్, మే 25: ప్రఖ్యాతి కార్మిక వాయకుడు, రాష్ట్రశాసనసభ సభ్యుడు, మాజీ ఉపమంత్రి శ్రీ ఎమ్. ఎస్. రాజలింగం అమెరికాకు బయల్దేరి వెళ్ళారు. అమెరికా కార్మికశాఖ ఈయన్ను ఆహ్వానించింది. శ్రీ రాజలింగం మూడు నెలలపాటు అమెరికాలో వుంటారు.

అమెరికాలో వుండగా శ్రీ రాజలింగం కార్మిక వ్యవహారాలనుగూర్చి అధ్యయనం చేస్తారు.

పాలంచగ్రామంలో అగ్నిప్రమాదం

రు 14 వేలు ఆస్తినష్టం: 19 ఇండ్లు దగ్ధం

కొత్తగూడెం, మే 24: ఇక్కడకు ఏడు మైళ్ళ దూరంలోని పాలంచ గ్రామంలో మొన్న అగ్నిప్రమాదం సంభవించినందున 19 పూరిళ్ళు పూర్తిగా కాలిపోయాయి. మొత్తం రు 14 వేలు విలువగల వ్యవసాయ పరికరాలు, ధాన్యం, కాయధాన్యాలు, వగలు కూడా తగులబడిపోయాయి. ప్రాణనష్టం ఏమీ జరగలేదు.

నిర్వాసులైన కుటుంబానికి 80 రూపాయల విలువగల వస్తువులను ఇచ్చేందుకు రెవిన్యూ అధికారులు తగిన ఏర్పాటు చేశారు. ఈ ప్రమాదానికి కారణం తెలియలేదు. (స్వ. వి.)

జమ్ములో అగ్నిప్రమాదం

లక్షరూపాయల ఆస్తినష్టం

జమ్ము, మే 24: నిన్న రాత్రి ఇక్కడి కలప అడితీలో జరిగిన అగ్నిప్రమాదంవల్ల సుమారు లక్ష రూపాయలు విలువగల కలప కాలిపోయింది. దీనికి సమీపంలోని ఆరు ఇళ్ళు కూడా పూర్తిగా కాలిపోయాయి.

దాల్మియాపై అభియోగం

జూన్ 2 న కోర్టులో హాజరుకావాలని తాఖీదు

న్యూఢిల్లీ, మే 24: సేఠ్ రామకృష్ణ దాల్మియా పైన మరి 8 మంది పేరు దాఖలు అయిన అభియోగంపై విచారణ జరపడానికి స్పెషల్ జడ్జిగా నియుక్తులైన అంబాలా సెషన్స్ జడ్జి శ్రీ హెచ్. ఆర్. ఖన్నా ప్రభుత్వానికి, ముద్దాయిలకు జూన్ 2 వ తేదీన కోర్టులో హాజరుకావలసిందని సూచిస్తూ నోటీసు పంపారు.

ప్రత్యేక పోలీసుశాఖ 1956 సెప్టెంబరు 26 వ తేదీన ఢిల్లీ ఆదనపు జిల్లా మాజిస్ట్రేట్ శ్రీ డి. డి. శర్మ కోర్టులో దాల్మియా ప్రభృతులపై అభియోగం దాఖలుచేసినది. ఫారిన్ ఛేంజ్ సంస్థను మోసంచేసి ఆ సంస్థకు చెందిన 28500,000 రూపాయలు అపహరించిన నేరం వారిపై మోపడం జరిగినది. ఆదనపు జిల్లా మాజిస్ట్రేట్ దర్యాప్తుచేసి ముద్దాయిలపై సెషన్సుకోర్టులో విచారణ జరగాలని ఇటీవల ఆదేశించాడు.

లోగడ ఈ నేరం సందర్భంలో సేఠ్ రామకృష్ణ దాల్మియాను అరెస్టు చేశారు. రెండులక్షల రూపాయల జామీనుపై విడుదలచేశారు. తరువాత జామీను మొత్తాన్ని 25 లక్షల రూపాయలకు తగ్గిస్తూ పంజాబ్ హైకోర్టు ఉత్తర్వు చేసినది.

ముంద్రాపై అభియోగం

లక్నో, మే 24: కాన్పూర్ ప్రత్తి మిల్లుల వ్యవహారాలలో మోసము, ఫోర్జరీ పత్రాల వినియోగాలకు (420, 471 ఐ. పి. సి) పై శ్రీ హరిదాస్ ముంద్రాను విచారిస్తున్న అదనపు జిల్లా మేజిస్ట్రేటు శ్రీ మహరాజ్ సింగ్, ముంద్రా న్యాయవాది దాఖలుచేసిన అర్జీమీద ఉత్తరువులను నిలిపిఉంచారు. ముంద్రాపై విచారణ జరిపే అధికారం యీ న్యాయస్థానానికి లేదని, న్యాయవాది యీ అర్జీలో పేర్కొన్నారు. న్యాయస్థానం శ్రీ ముంద్రాను విడుదల అయినా చేయాలనీ, లేదా యీ అభియోగాన్ని హైకోర్టుకైనా పంపాలనీ వీరు కోరారు.

శ్రీ ముంద్రా న్యాయస్థానానికి హాజరైనారు.

వాతావరణం సూచన

మద్రాసు, మే 25: రాయలసీమలో స్థానికంగా జల్లులు పడ్డాయి. నిజామాబాద్, రామగుండాలలో అత్యధిక కోస్తం (48°)

	ఉష్ణోగ్రత గ	క
కళింగపట్నం	34	29
గన్నవరం	38	27
కాకినాడ	36	28
మచిలీపట్నం	36	29
నెల్లూరు	39	29
నిడదవోలు	37	28
ఒంగోలు	32	29
విశాఖపట్నం	36	29
కొంటచింతల	41	29
అనంతపురం	40	24
ఆరోగ్యవరం	36	22
కడప	41	29
కర్నూలు	42	27
హైదరాబాదు	40	28
ఖమ్మం మెట్టు	41	29
మహబూబ్‌నగరం	42	27
నిజామాబాదు	43	32
రామగుండం	43	31
భద్రాచలంరోడ్	41	29
హనుమకొండ	42	29
మదిరాసు	36	28
ఉదకమండలం	21	06
బెంగుళూరు	31	22
న్యూఢిల్లీ	41	27

కార్నికాలో తిరుగుబాటు

(1 వ పేజీ తరువాయి)

డారు. ఈలోగానే అయా చోట్లలో 12 మంది సభ్యులతో ప్రజారక్షణ సంఘం ఏర్పడింది. అల్బీరియర్స్ ప్రజారక్షణ సంఘం పద్ధతి ప్రకారమే ఇది ఏర్పడింది.

అల్బీరియర్స్‌లో తిరుగుబాటు పాలించిన పెద్దలు, ఫ్రాన్సు అంతటా గూడా కార్సికాలో జరిగినటే జరగాలని భావిస్తున్నారు.

అల్జీరియా - ట్యునీషియా సరిహద్దులో తిరిగి ఫ్రెంచి సైన్యాలు, ట్యునీషియా సైన్యాలు పోరాటం సాగించుకున్నాయి.

డిగాలీ విషయమై ఫ్లింలీ వైఖరి

పారిస్, మే 24: జనరల్ డిగాలీతో సూట్లాడ్డం, మంతనాలు సాగించడం ఫ్రెంచి ప్రధాని శ్రీ ఫ్లింలీకి ఎంతమాత్రం ఇష్టంగాలేదని, శ్రీ ఫ్లింలీ, జనరల్ డిగాలీని కలుసుకోవాలని ఆలోచనలు గూడా చెయ్యడంలేదని ఫ్రెంచి అధికార వర్గాలవారు చెబుతున్నారు.

ఫ్రాన్సులో ఇప్పుడు పత్రికలన్నీ అల్జీరియా, ఫ్రాన్సులమధ్య సంబంధాలు తెగిపోయినట్లు బహిరంగంగా వ్రాస్తున్నాయి. అల్జీరియాలో జరుగుతున్న పనులను తిరుగుబాటుగాను, విప్లవంగాను, వర్ణిస్తున్నాయి.

"ఫ్రాన్సులోగూడా ప్రజారక్షణ సంఘాలు ఏర్పడుతున్నట్లు తెలుస్తోంది. ఇంతవరకు అటువంటి రెండుసంఘాలు కరపత్రాలుకొటి ప్రజలకు పంచిపెట్టాయి. జనరల్ డిగాలీకి అధికారం అప్పగించవలసిందిగా కోరుతూ ప్రజలు, దేశాధ్యక్షుడైన శ్రీ కోటీకి తింతివారిలు, మహాజర్లు పంపాలని, ఒక ప్రజారక్షణసంఘం తన కరపత్రాలలో విజ్ఞప్తులు జారీచేసింది.

ఫ్రాన్సులో ఇట్లా రిపబ్లికన్ ధర్మానికి భంగంకలుగుతూవుంటే ప్రభుత్వం చూస్తూవూరుకోరాదని, వెంటనే ఈ రకం ప్రజారక్షణసంఘాల నిర్మాణాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయాలని 186 కార్మిక సమ్యూనుల మేయర్లు ప్రధానమంత్రి శ్రీ ఫ్లింలీకి విన్నపంచేసుకున్నారు.

జాలరాయివీజీ దౌత్యం

పారిస్, మే 24: ఫ్రెంచి పార్లమెంటులో కన్సర్వేటివ్ పక్షం పక్షనాయకుడైన శ్రీ జాలరాయివీజీ నేడు పారిస్ నుంచి అల్జీరియాకు బయలుదేరి వెళ్ళారు. రాజకీయవర్గాలవారు ఈయన ప్రయాణానికి ప్రాముఖ్యం ఇస్తున్నారు.

ప్రధానమంత్రి శ్రీ ఫ్లింలీ ఆనుమతితో అల్జీరియా ఫ్రాన్సుల మధ్య పరోక్షధ్యక్షపద్ధతికి ఈయన బయలుదేరి పోతున్నట్లు తెలుస్తున్నది. అయితే అల్జీరియా ప్రజారక్షణసంఘం మాత్రం శ్రీ పిజరాకను హర్షించడంలేదు.

అల్జీరియాలో తిరుగుబాటు ప్రారంభమై 15 రోజులు దాటుతోంది. ఇంతవరకు శ్రీ ఫ్లింలీతో రాజీకి వాళ్ళు సిద్ధపడటంలేదు. అందువల్ల ఇప్పుడు గూడా రాజీ పడితే అవకాశం ఏమీ లేదనే పరిశీలకులు అంటున్నారు.

అల్జీరియాలో ఖైదీల విడుదల

అల్జీరియాలో నిర్బంధ శిబిరాలలో వున్న 1457 మంది ఖైదీలను తాము త్వరలో వదలగలమని అక్కడి ఫ్రెంచివిసేనాని జనరల్ సలాన్ ప్రకటించారు.

ఫ్రాన్సునుంచి అల్జీరియాకు నేడు రెండు ఓడల్లో 4 వేల మంది సైనికులు వచ్చారు. వీరిలో చాలామంది జనరల్ డిగాలీ అధికారంలోకి రావాలంటూ నినాదాలు మొదలు పెట్టారు. సైనికులు "బూర్జువాకు ఉజ" అని అనగా ప్రజలు "ఫ్లింలీకి ఉరి" అంటూ అరిచారు.

ఈలోగా అల్జీరియా ప్రజారక్షణ సంఘం సమావేశమై 90 నిమిషాలపాటు రాజకీయ పరిస్థితులను గూర్చి చర్చించింది.

ఈ ప్రజారక్షణ సంఘం అధ్యక్షుడు శ్రీ సిద్ కాదారాపాస్‌కు శ్రీ అబ్దుస్సలామ్‌ను రాయబారిగా పంపించారు. ఈ రాయబారి ఫ్రాన్సు అధ్యక్షునితో 30 నిమిషాల సేపు మాట్లాడారు. జనరల్ సలాన్ ఈ రాయబారి ద్వారా శ్రీ కోటీకి ఒక సందేశం పంపించినట్లు తెలుస్తోంది.

ఫ్రాన్సులో రాజ్యాంగ సంస్కరణ

పార్లమెంటులో ఫ్లింలీ ప్రసంగం

పారిస్, మే 24: ఫ్రెంచి ప్రధాని శ్రీ ఫ్లింలీ తాను తయారు చేయించిన రాజ్యాంగ సంస్కరణ పథకాన్ని పార్లమెంటుముందు వుంచారు. పార్లమెంటు పిటిని ఆమోదించగానే, తాను రాజీనామా చేస్తానని ఆయన పార్లమెంటుకు తెలియజేశారు.

ఒక్కవారం రోజుల్లో పార్లమెంటు ఈ సంస్కరణలకు ఆమోదాన్ని తెలియజేస్తుందని ప్రభుత్వవర్గాలవారు భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ సంస్కరణలను సర్వ జనమోదించు సంఘం పరిశీలించి, 21-12 ఓట్లతో సంస్కరణల మాత్రాన్ని ఆమోదించింది. కమ్యూనిస్టులు ఈ సంస్కరణలకు వ్యతిరేకంగా ఓటు చేశారు.

ఈ సంస్కరణలలోవున్న ప్రధానాంశాలు ఇవి: (1) ఉత్తర్వుల ద్వారా శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి వుండాలి. (2) ప్రభుత్వాన్ని పడద్రోయాలంటే అభిశంస తీర్మానాన్ని తీసుకురావాలి. అంతేగాక, ఆ తీర్మానం, తత్పశ్చాత్ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలంటూగూడా పేర్కొనాలి. ఇవిగాక మరికొన్ని సంస్కరణలు గూడా వున్నాయి. ఇవి అన్నీ పార్లమెంటు అధికారాలను తగ్గించి, ప్రభుత్వము అధికారాలను అధికంచేస్తాయి.

ఆకాశవాణి

మంగళవారం, మే 27

హైదరాబాదు

(405.4 మీటర్లు)

ఉ॥ 6-50 సుప్రభాత్ 7 తె. వా. 7-15 విజయవాడలో వలె 7-45 క. వా. 8 అం. వా. 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీతపాఠం 8-45 లలిత గాత్ర సంగీతం 9 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 మిశ్రమాధురి రికార్డులు 12.50 మ. వా. 1 మహిళా సమాజం 1-30 వాద్యగోష్ఠి 1-50 తె. వా. 2 సుగమ సంగీతం 2-10 ఉ. వా. 2-20 సుగమసంగీత్ 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 గ్రామసీమ 7 తె. వా. 7-15 గ్రామసీమ 7-30 ప్రసంగం-ఉర్దూ 7.45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-50 భక్తి సంగీతం (రి) 8 తిహాదక్ హుస్సేన్ 8-15 హిందూస్థాని వాద్య సంగీతం 8-30 అపూర్వరాగ కీర్తనలు: వింజమూరి వరద రాజయ్యంగారి 9-15 ఉ. వా. 9-30 సైఫల్ ముల్క్ (ఉర్దూ పద్యనాటిక) 10 హిందూస్థానీ వాద్య సంగీతం 10-15 తిసాదక్ హుస్సేన్ 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6-35 ప్రసారతరంగిణి 6-40 భక్తిరంజని 7 తెలుగు వా॥ 7-15 చిన్నబాలయ్య - నాదస్వరం 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వా॥ 8-15 హిందీలో వా॥ 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1 మహిళాసమాజం (హైదరాబాదు నుండి రిలే) 1-30 శాస్త్రీయ సంగీతం 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగు వా॥ 2 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం - పురాణ కాలక్షేపం 7-30 దపలసుయోధనం సంస్కృతి జాటిక-నిర్వహణ-శ్రీమంగళి లక్ష్మీకాంతం 8 విజయవాడ వినాయకరావు చౌదరి 8-30 సుగమ సంగీతం రికార్డులు మాధవపెద్ది, సరోజిని 8-45 ఆకాశ అటలపోటీల వారలు 9-00 ఆంగ్లమున వా॥ 9-15 సాహిత్యసంధిని కటమంచి రామలింగారెడ్డి విమర్శనలు-చిరుమామిళ్ళ శివరామప్రసాద్ 9-30 వాద్యబృందం - నిలయవిద్వాంసులు 10 ఎం. చిన్నబాలయ్య-నాదస్వరం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

(819.1 మీటర్లు)

ఉ॥ 6.50 స్వాగతము, తిరుప్పావై యార్ స్వాగతము 6.55 పెటి కార్యక్రమ వివరణ (తమిళము) 7-0 తుదిప్పాడల్ గళ్ 7-10 వాతావరణ సూచన (తమిళము) విరామ సంగీతము 7-15 తమిళమున వార్తలు 7-30 కిర్కాళి వి. ఆర్. సుబ్రహ్మణ్యం 8-15 ప్రసార సమాప్తి.

(819.1 మీటర్లు)

మ॥ 1-0 కె. ఆర్. లక్ష్మి 1-30 గీతి మంజరి 1-40 హిందీలో వార్తలు 1-50 గీతిమాలిక: ఎమ్. కె. గోవిందరాజ భాగవతర్, జి. ఎ. నటరాజ అయ్యర్ 2-0 తె. వా. 2-10 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

(819.1 మీటర్లు)

సా॥ 5-30 ఎస్. నటరాజన్, వయోలిన్ 6-05 ప్రాంతీయ కెయిదికళ్ (తమిళము) 6-15 కిర్కాళి వి. ఆర్. సుబ్రహ్మణ్యం 6.45 ఎ. కాంతి 7-15 తె. వా. 7-30 గానలహరి ప్రొఫెసర్ వారాయణ్ రావ్ వ్యాసి 7.45 మద్రాస్ బి వలె 9-0 సుగమ సంగీత్ 9-15 హిందీపాఠము ఎమ్. రామయా 9-30 వాద్యబృందము 10-0 పాడల్ పెట్ట పడికళ్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.8, 41.82 మీటర్లు)

ఉ॥ 6.50 ఎ వలె 7 తెలుగున వా. 7-15 వాద్యసంగీతం నిలయ విద్వాంసులు 7-30 ఎ వలె 8 ఆంగమున వా. 8-15 ప్రసారసమాప్తి

(211.8, 31.28 మీటర్లు)

మ॥ 12 కొర్నికుల కార్యక్రమము 12-30 ప్రసార సమాప్తి. 1 ఎ వలె 1-30 ఆంగ్లమున వా. 1-40 గీతి మంజరి 1

ముస్లిములు కాంగ్రెసుకు విధేయులై ఉండాలి

కోటా, మే 17 : అల్పసంఖ్యాకులకు అన్నిరంగాలలోను తగురక్షణ లివ్వాలని, ఉర్దూభాషాభివృద్ధికి తగు అవకాశాలు కలుగజేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కాంగ్రెసు నాయకులు విజ్ఞప్తి చేయడం హర్షింపదగినదనీ, ఇది ముఖ్యంగా ముస్లింలకు శుభసూచకమనీ ముస్లీ మహమ్మద్ ముస్తఫా తమ కృతజ్ఞత తెలియజేస్తున్నారు. ప్రధాని శ్రీ నెహ్రూ ఈవిషయంలో చేసిన కృషికి ముస్లీములు కృతజ్ఞులై ఉండాలని, ముస్తఫా మరియు, మూలసా అజాద్ ల ఆశయమైన అల్పసంఖ్యాకుల రక్షణ ఆచరణలో పెడుతున్నందుకు కాంగ్రెసులో విలీనమై చేరాలని, మతతత్వవాదం నిర్మూలించడానికి తోడ్పడాలని తమ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

బెంగుళూరు, మద్రాసు, హైదరాబాద్ నీలుపు వనపరించి రాశ !

(మద్రాసు అడ్రసు మార్చు గుర్తిందండి.)

అంతు చిక్కని మీ వ్యాధులకు కవిరాజ్ పండిత దుర్గాదత్త శర్మ వైద్యవాచస్పతి ప్రవచన ప్రఖ్యాత "నవరత్నకల్ప" కనిపెట్టిన వారిని సంప్రదింపుడు.

బెంగుళూరు: తిరుగుప్రయాణంలో ప్రతినెల 25(సా॥ 4—7-30) మద్రాసు ఉడ్‌లాండ్ హోటల్, నెం. 5 సంపంగిటాంక్ రోడ్. ఫోన్ : 2161.

మదరాసు: తిరుగు ప్రయాణంలో ప్రతినెల 26వతేదీ (శ॥ 10-30 నుండి 12-30 సా॥ 4 నుండి 7-30 వరకు ఉడ్‌లాండ్స్ హోటల్, ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్, మైలాపూర్ ఫోన్ : 16461.

హైదరాబాదు: (తిరుగుప్రయాణం) 27 వ తేదీ (శ॥9-30-12-30; సా॥ 4—7-30) తాజ్‌మహల్ హోటల్ కింగ్‌కోఠీరోడ్, ఫోన్: 5591.

పై వేళల గమనించి విలువైన వైద్య సలహా పొందుడు వేళలు తప్పకుండుటకు వీరు విమానంలో వెళ్లుదురు.

"నవరత్న కల్ప వాడండి"

వక్రాలు, మూడిక్కాలు, ముత్యాలు వగడాలు, పన్నులు, గోపేదికములు, నీలమణులువగైరా కొమ్మిది విలువగల రాళ్లు కలిసినవి.

అజీర్ణ వ్యాధులు, శ్వేతకుష్ఠు బోదకాలు, భగందరము, వాతీవణము, మూలవ్యాధి, ఉబ్బసం, రక్తదోషం, మొదలగు అన్నివిధములైన దీర్ఘవ్యాధులకు ఆదర్శ ఔషధము ఇదొక్కటే.

అడ్రసుకు ఉచిత లిటరేచరుకు :

NAVRATNA KALPA PHARMACY
Jullundur City (India)

బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

(స్థాపితము : 1906 సెప్టెంబరు 7 వ తేది)

వసూలయిన మూల ధనం	...	రూ. 5,50,00,000
కాల్లించిన మూల ధనం	...	రూ. 3,00,00,000
రిజర్వు ఫండు	... ...	రూ. 3,10,00,000

హెడ్ఆఫీసు : మహాత్మాగాంధి రోడు, బొంబాయి.

దక్షిణ ఇండియాలో బ్రాంచీలు :

1. బెంగుళూరు ... ... అవెన్యూరోడ్డు
2. కోయంబుతూరు ... ... పోస్టాఫీసు రోడ్డు
3. హైదరాబాద్ (దక్కన్) ... సుల్తాన్‌బజారు
4. కలికటు ... ... సిల్క్ వీధి
5. మద్రాసు ... ... ఆర్మీనియన్ వీధి
6. విశాఖపట్నం ... ... కాంప్బెల్ వీధి

ఇండియా ముఖ్య నగరాలలో ఇతర బ్రాంచీలు.

విదేశపు బ్రాంచీలు :

లండన్ : 17, మూర్ గేట్, లండన్ ఇ. సి. 2.

ఏడెన్-దారెస్సలాం-జింజా-కంపాలా-కరాచి-ముంబాసా-నైరోబి - ఒసాకా - సింగపూర్ - టోకియో.

డైరెక్టర్లు:

సర్ కవాసిజహాంగీర్, బారోనెట్, జి.బి.ఇ., కె.సి.ఐ.ఇ.(చైర్మన్); శ్రీ అంబాలాల్ సారాభాయ్; సర్ జోసఫ్ కె. బి. ఇ., శ్రీరాం నివాస్ రాం సారాయణ్; శ్రీ భగవాన్‌దాస్ సి. మెహతా; శ్రీ కృష్ణరాజ్ ఎం. డి. తాకర్సే; శ్రీ ఎ. డి. ప్రాఫ్; శ్రీమదన్ మోహన్ మంగల్‌దాస్; శ్రీ ఎన్. కే. పెటిగార, సర్ విఠల్ ఎన్. దన్దావర్కర్.

విదేశమారకం, జనరల్ బ్యాంకింగ్ వ్యాపారం చేయబడును.

కోరినవారికి సంతోషపూర్వకంగా వివరములు తెలుపబడును.

టి. ఆర్. లాల్‌వాని, జనరల్ మేనేజర్.

భారత ప్రభుత్వము

1958-59 స్కాలర్ షిప్పులు

షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలు ఇతర వెనుకబడిన జాతులు.

ఇండియాలోని గుర్తింపబడిన పోస్టుమెట్రిక్ సంస్థలందు స్కాలర్ షిప్పులు పొందుటకై పైన తెలిపిన గ్రూపులనుండి 1958-59 భారత ప్రభుత్వ స్కాలర్ షిప్‌లకు నిర్ణయించిన ఫారములో దరఖాస్తులు కోరబడుచున్నవి.

1957-58 సంలో స్కాలర్‌షిప్ పొంది తమ కోర్సు పూర్తి చేసికొనుటకై 1958-59 లో ఆ స్కాలర్ షిప్‌ను తిరిగా పొందగోరు అభ్యర్థులు, తమ దరఖాస్తులను "రీన్యూయల్"కై నిర్ణయించిన ఫారములో పంపుకొనవలెను. ఈ ఫారములు తాము చదివిన విద్యాసంస్థల ప్రధానాధికారివద్ద లభించును.

1957-58లో స్కాలర్ షిప్‌లు పొంది, తమ విద్య పూర్తిచేసికొని, అంతకు పైబడిన చదువులకు పోదలచినవారు, కొత్తగా దరఖాస్తు చేయుదురు తమ దరఖాస్తును నిర్ణయించిన "కొత్త" ఫారములలో పంపుకొనవలెను. ఈ ఫారములు సెక్రటరీ, షెడ్యూల్డు కులములు - షెడ్యూల్డు తెగలు - ఇతర వెనుకబడినజాతుల స్కాలర్ షిప్స్ బోర్డు, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, న్యూఢిల్లీ-2 వారినుండి పొందవచ్చును.

"రీన్యూయల్సు, "కొత్త" స్కాలర్ షిప్‌లకు దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేది-1958 జూలై 31. DA-58/78.

ఒంగోలు ప్రాంతంలో సిగరెట్ ఫ్యాక్టరీ

జాతీయ పొగాకుకంపెనీ కార్మికుల విజ్ఞప్తి

ఒంగోలు, మే 22: ఈ ప్రాంతంలో ప్రభుత్వం సిగరెట్ ఫ్యాక్టరీ ఒకటి నెలకొల్పాలని ఇక్కడ జరిగిన జాతీయ పొగాకుకంపెనీ కార్మికసంఘ విదవ మహాసభ అర్థించింది.

మహాసభకు శ్రీ కె. ఎల్. నరసింహారావు అధ్యక్షత వహించారు. శ్రీ జె. సత్యనారాయణ మాట్లాడుతూ, కార్మికుల తమ కోరికలను సాధించుకునేందుకు సుసంఘటితం కావటం అవసరమన్నారు.

ఫ్యాక్టరీయజమానులు కార్మిక సంఘంతో సంప్రదించి కార్మికుల సీనియారిటిజాబితాయారు చెయ్యాలనీ, పొగాకు వర్గీకరణ (గ్రేడింగ్) కూడా ఇక్కడే జరిపించి కార్మికులకు అదనంగా పనులు దూపాలనీ మహాసభ కోరింది. కార్యక్రమ ప్రారంభంలో కేంద్ర విద్యామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ మృతికీ, ఆంధ్రపాయపుడు శ్రీ బులుసు సాంబమూర్తి మృతికీ, శ్రీ ఆర్. రాఘవయ్య మృతికీ సంతాపం వెలడిమూ తీర్మానించడమైనది. కార్మికసంఘం నూతన అధ్యక్షుడు, కార్యదర్శులుగా శ్రీయుతులు కె. ఎల్. నరసింహం, ఎం. వెంకటసుబ్బయ్య ఎన్నికయ్యారు.

పొయంత్రం కాపవధ్యక్షుడు డా॥ బి. ఎల్. నారాయణ అధ్యక్షతన కార్మికసంఘం బహిరంగసభను ఏర్పాటుచేసింది. శ్రీయుతులు జె. సత్యనారాయణ, కె. ఎల్. నరసింహం ప్రసంగించారు. (స్వ. వి.)

ఒంగోలు వర్తకసంఘ కార్యవర్గం

ఒంగోలు, మే 22 : పట్టణవర్తక సంఘం శ్రీ టి. లక్ష్మయ్య శ్రేష్ఠి అధ్యక్షతన సమావేశమై నూతన కార్యవర్గానికి దిగువ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షుడు - శ్రీ డి. శ్రీరంగశాస్త్రి, ఉపాధ్యక్షుడు-శ్రీ కె. కోటయ్య, కార్యదర్శి - శ్రీ పి. ఆదిశేషయ్య, సంయుక్త కార్యదర్శి - శ్రీ టి. వెంకటేశ్వర్లు, కోశాధికారి - శ్రీ సి. సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు - శ్రీయుతులు టి. నరసింహస్వామి, ఐ. వెంకటేశ్వర్లు, బి. హనుమంతరావు, బి. పిచ్చయ్య, టి. రామనాథం, కె. శ్రీమన్నారాయణ, పి. రాజగోపాల్ కె. వెంకటేశ్వరు, ఎన్. సుబ్బారాయుడు, పి. ఎం బిరమన్నారు. (స్వ. వి.)

ఎగువసభ ఎన్నికల ఏర్పాట్లు

రాయలసీమ శాసన సభ్యుల సమావేశం వాయిదా

హైదరాబాదు, మే 24 : చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురంజిల్లాలకు సంబంధించిన కాంగ్రెసు శాసన సభ్యులు, పార్లమెంటుసభ్యులు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుల ఎగువసభ అభ్యర్థుల సమావేశం జూన్ 4 వ తేదినుంచి, 6 వ తేది 4 గంటలకు వాయిదాపడింది. ఈ సమావేశం ఆ జాడు అనంతపురం జిల్లాకాంగ్రెసు కార్యాలయంలో జరుగుతుంది.

క్షయవ్యాధి గ్రస్తులకు ఒంటరి పడకలు

1958-59 లో క్షయవ్యాధి గ్రస్తులకు సుమారు వెయ్యిఒంటరి పడకలను ఏర్పాటుచెయ్యడానికి రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన ప్రతిపాదనలు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయి వర్షమాన ఆర్థికసంవత్సరంలో ఇందునిమిత్తం 10 లక్షలు కేటాయించారు.

1957-58 లో వివిధ రాష్ట్రప్రభుత్వాలు 1448 ఒంటరిపడకలను ఏర్పాటు చేయడానికి ఇండియా ప్రభుత్వం అనుమతించింది. రాష్ట్రాలవారీగా పడకలు:-

ఆంధ్రప్రదేశ్ 240, మద్రాసు 198, కేరళ 150, పశ్చిమబెంగాలు 500, బీహారు 220, రాజస్థాన్ 40, ఉత్తరప్రదేశ్ 50, మైసూరు 50, పశ్చిమబెంగాలు, బీహారు ప్రభుత్వాలు తమకు చేయించిన పడకలన్నీ ఏర్పాటు చేశాయి. ఆంధ్రప్రదేశ్ 166 పడకలను మద్రాసు 60 పడకలను ఏర్పాటు చేశాయి.

ద్వితీయ ప్రణాళికాకాలంలో వివిధ రాష్ట్రాలలోని ఆసుపత్రులలో 4 వేలు ఒంటరి పడకలను ఏర్పాటుచేయాలని ప్రతిపాదించారు. ఈపథకంకింద రాష్ట్రప్రభుత్వాలకు పునరావృతం కాని వ్యయంలో నూటికి 50 వంతులు కేంద్రం ధనసహాయం చేస్తుంది. అయితే చేసే ధనసహాయం తల ఒక్కంటికి 1250 రూ పరిమితికి లోబడిఉంటుంది.

ఆంధ్రలో చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం

అఖిల పక్ష సమావేశం

హైదరాబాదు, మే 24 : ఎక్కువగా చిన్న మొత్తాల పొదుపు చెయ్యడానికై తమలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఒక అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నారు.

జాతీయ పొదుపు ఉద్యమం ప్రాంతీయాధికారి శ్రీ జి. రామచంద్రప్రతిక్రియలనిధులకు ఈ విషయం వెల్లడినూ చిన్న మొత్తాల పొదుపు ఉద్యమంలో అధికారుల తోడ్పాటును ఆర్థించడానికై జూన్ 8 వ తేదిని రాష్ట్రప్రభుత్వపు కార్యదర్శుల ఆయా శాఖాధిపతుల సమావేశంకూడా జరగవలదని ప్రకటించారు.

హైదరాబాదులో జీవనమూల్యం

హైదరాబాదు, మే 24 : మార్చినెలతో పోలిస్తే ఏప్రిల్‌లో కార్మిక తరగతుల వాడకం ధరల సూచి హైదరాబాదు నగరంలో 181 నుండి 180 అయి ఒక పాయింటు తగ్గింది. (ఆధార 1948-44—100) ఒరంగల్లులో 8 పాయింట్లు తగ్గి 192, నిజామాబాదులో 7 పాయింటు తగ్గి 197 అయింది. ఆహార వస్తువుల ధరలతగ్గుదలే ఇందుకు కారణం

లింగాల స్టేషన్‌కు అదనపు పోలీసులు

హైదరాబాదు, మే 24 : కోయనూతల, శాతిరెడ్డిపల్లి గ్రామాలలో అదనపు పోలీసును వుంచేందుకు వీలుగా కడపజిల్లా, లింగాల పోలీసు సీమనులో శాశ్వతికంగా అదనంగా ఇద్దరు హెడ్ కానిస్టబుల్సు, 10 మంది పోలీసు నియామకమును మరో మూడు నెలల వరకు ప్రభుత్వం మంజూరు చేసింది.

బ్రిటిషు ఇండియా కార్పొరేషన్

అలహాబాదు హైకోర్టు ఉత్తరువు

అలహాబాద్, మే 23 : తమ దరఖాస్తు విచారణ ముగిసేవరకు. బ్రిటిషు ఇండియా కార్పొరేషన్ వ్యవహారాలు పరిశీలించడానికి ఒక ఒక అధ్యక్షుణ్ణి నియమించ వలసిందని భారతీయమాపంస్థ పెట్టుకున్న దరఖాస్తును అంగీకరిస్తూ అలహాబాదు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఉపాధ్యాయ శ్రీ హరిదాస్ ముంద్రా స్థానే శ్రీ హరిశంకర దత్తుర్వేదిని బ్రిటిషు ఇండియా కార్పొరేషనుకు అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తరువు జారీచేశారు.

తమ దరఖాస్తు విచారణ ముగిసేవరకు శ్రీ హరిదాస్ ముంద్రాను, బ్రిటిషు ఇండియా కార్పొరేషనుకు సంబంధించిన మరి ఆయనగారు డైరక్టర్లను, ఆపరంపరు డైరక్టర్లుగా వ్యవహరించకుండా తాత్కాలిక నిషేధపు ఉత్తరువు ఇవ్వవలసిందని భారతీయమాపంస్థ దరఖాస్తు పై అలహాబాదు హైకోర్టు న్యాయమూర్తి ఉత్తరువులో జారీచేశారు తాము ఈ విషయంలో మే 16 వ తేదిని ఇచ్చిన నిషేధపు ఉత్తరువే అమలులో ఉండగలదని అన్నారు.

ఖనిజాల ఉత్పత్తి, వ్యాపారం

సలహాసంఘంసిఫార్సులు

హైదరాబాదు, మే 23 : ఖనిజాల ఉత్పత్తిని ఖనిజవ్యాపారాన్ని, పెంపొందించడానికి అవసరమైన చర్యలను గురించి విచారణ జరపవలసినదిగా ఖనిజాల సలహాసంఘం భారతప్రభుత్వానికి సిఫారసు చేసింది. ప్రభుత్వ వాణిజ్యసంస్థ ఖనిజాల విషయంలో చేసే ఎగుమతి వ్యాపారం దృష్ట్యా చిన్న గనుల పనులూ ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలనికూడ ఈ సంఘం సిఫారసు చేసింది.

ఖనిజాలవిషయంలో ప్రభుత్వ వ్యాపారాన్నిగురించి భారతప్రభుత్వం అంతిమ నిర్ణయాలు చేసేముందు పలహా సంఘాన్ని సంప్రతించాలని మరొక సిఫారసు చేసింది.

1956 వ సంవత్సరపు పారిశ్రామిక విధాన తీర్మానాన్ని సవరించ వలసిన అవసరం లేదనీ, ఖనిజాల ఉత్పత్తి విషయంలో ఈ తీర్మానాన్ని సాధ్యమైనంతి త్వరలో ప్రభుత్వం తీవ్రచర్యలు తీసుకోవాలని సూచించారు. భూగర్భశాస్త్రం గనులశాస్త్రం విషయంలో పరిశోధనలు జరపడానికి విదేశాలకు ప్రతినిధిబృందాలను పంపేటప్పుడు అర్హులైన అధికారుల పేరను ప్రతిపాదించడానికి రాష్ట్రప్రభుత్వాలకు అవకాశం ఇవ్వాలని మరొక తీర్మానం జరిగింది. భారతప్రభుత్వ భూగర్భ పరిశీలనశాఖ ప్రచురణలు రాష్ట్రప్రభుత్వాలకు ఉచితంగా ఇవ్వాలని ఈ సలహాసంఘం అభిప్రాయపడింది.

గనుల పరిశ్రమకు అత్యవసరమైన పరికరాల దిగుమతికి గాను లైసెన్సుల మంజూరుకు పంపే దరఖాస్తులు భారతి గనుల సమాచార కార్యాలయంద్వారా పంపాలని మరొక సూచన వచ్చింది.

చిన్నరకం గనుల యజమానులు సహకార సంఘాలు ఏర్పర్చుకునే విషయం ఇంకా పరిశీలించాలని సిఫారసుచేశారు రాయలిటీ రేట విషయంలో ఏవైనా మినహాయింపులు అవసరమా అన్న విషయాన్ని పరిశీలించడానికి ఈ సలహా సంఘం శ్రీ బి. సి. కుకా యం. పి. అధ్యక్షతక్రింద ఒక ఉపసంఘాన్ని నెలకొల్పింది.

వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన పోస్టుగ్రాడ్యుయేటు విద్యార్థులకు ఖనిజాల అన్వేషణ కృషిలో నియోగించాలన్న విషయాన్ని ప్రభుత్వం పరిశీలించాలని కూడా సూచించారు.

క్షయ చికిత్సా కేంద్రాలు

భారతదేశంలో క్షయనిరోధక కృషి కవసరమైన సిబ్బందిని సమకూర్చడానికి వివిధ తరగతులకు చెందిన కార్యకర్తలకు శిక్షణ యివ్వడానికి, వ్యాధి నిదానము, నిరోధాలకు ఆధునిక పద్ధతులను ప్రదర్శన పూర్వకంగా వివరించడానికి 15 శిక్షణ, ప్రదర్శన కేంద్రాల స్థాపనకు ఒక పథకం ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఏర్పాటుచేశారు. ఎక్స్‌రే పరికరాలకు, ప్రయోగ కేంద్రాల పరికరాలకు కేంద్రప్రభుత్వం సబ్సిడీ రూపములో కేంద్రానికి 2 లక్షల రూపాయలిస్తుగలదు. మిగిలిన మొత్తాన్ని రాష్ట్రప్రభుత్వాలు భరిస్తాయి.

న్యూఢిల్లీ, పాట్నా, త్రివేండ్రం, మద్రాసు, నాగపూరు, ఆరోగ్యవరం, కలకత్తాలలో తుయ ప్రదర్శన, శిక్షణ కేంద్రాలున్నాయి.

ప్రపంచ శిశుసంక్షేమ నిధి తోడ్పాటుతో 440 లక్షల రూపాయల వ్యయములో జాతీయ క్షయచికిత్సా కేంద్రాన్ని నెలకొల్పడానికి తలపెట్టారు. శిశు సంక్షేమ నిధి 1958-వ సంవత్సరపు బడ్జెటులో భారతప్రభుత్వానికి 9,75,000 డాలర్లు కేటాయించారు. భారత జీవ్య పరిశోధన సంస్థ వారు 1955 సెప్టెంబరునుంచీ దేశంలో క్షయ రోగ పరిశీలనలు జరుపుతున్నారు. భారతదేశములో 25 లక్షలమంది ఈ వ్యాధితో బాధపడుతున్నట్లు శాస్త్రీయ అంచనాలను బట్టి తేలింది.

ప్రాథమికోపాధ్యాయులకు సమాన జీతాలు

రాష్ట్ర పరిషత్తు విజ్ఞప్తి

బందరు, మే 21 : పాఠశాలలు ఏవరియాజమాన్యంలో ఉన్నా ప్రాథమికోపాధ్యాయులందరికీ సమానజీతాలు ఇవ్వాలనీ, ఉపాధ్యాయుల పిల్లలకు స్కూలుఫైనల్ వరకు ఉచిత విద్యా సౌకర్యాలు లభింపజెయ్యాలనీ, నిన్న ఇక్కడ జరిగిన రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ పరిషత్తు మహాసభ ప్రభుత్వాన్ని అర్థించింది.

ప్రాథమిక పాఠశాలలో విద్యుత్ తరగతి పరీక్షయందు ఉత్తీర్ణులైన విద్యార్థులను వేరొక పరీక్షతో నిమిత్తం లేకుండ మొదటిఫారంలో చేర్చుకోవాలనీ, ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణం చేయవలసిన వయస్సును 60 ఏళ్ళకు నిర్ణయించాలనీ, మద్రాసు రాష్ట్రంలోవలె పిరికి ప్రావిడెంట్ ఫండ్, పింఛనీ సౌకర్యాలు కలిగించాలనీ, విద్యార్థుల పనిటు హాజరుసంఖ్యను 25 నుంచి 20 కి తగ్గించాలనీ, అరికట్టవలసినది. ఉపాధ్యాయులకు ఇంటి అద్దెకు సంబంధించి మంజూరు చేయ్యాలనీ, ఎయిడెడ్ పాఠశాలలను వెంటనే స్వాధీన పరుచుకోవాలనీకూడా కోరడమైనది.

రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ పరిషత్తు నూతన కార్యవర్గానికి దిగువ సభ్యులు ఎన్నికయ్యారు. అధ్యక్షుడు శ్రీ డి. ఎస్. శర్మ ఉపాధ్యక్షులు- శ్రీయుతులు వి. బాపయ్య ఎ. రామమూర్తి కార్యదర్శి శ్రీ టి. వి. సుబ్బారావు సంయుక్త కార్యదర్శి శ్రీ వి. విశ్వేశ్వర రావు, కోశాధికారి శ్రీ కె. వెంకటస్వామి కృష్ణా జిల్లా బోర్డు ప్రాథమికోపాధ్యాయ సంఘానికి దిగువ సభ్యులతో కార్యవర్గం ఏర్పాటయింది అధ్యక్షుడు శ్రీ ఎం. వి. అప్పారావు ఉపాధ్యక్షులు శ్రీ ఎం. కోటేశ్వరరావు శ్రీమతి బి. కనకమ్మ కార్యదర్శి శ్రీ డి వెంకటేశ్వరరావు సంయుక్త కార్యదర్శి శ్రీ వి.ఎస్. ఆర్. కె. శర్మ కోశాధికారి శ్రీ ఎం వెంకట్రామయ్య కృష్ణా జిల్లా పరిషత్తు కార్యవర్గానికి దిగువ సభ్యులు ఎన్నికయ్యారు అధ్యక్షుడు శ్రీ జి. కోటయ్య ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. బాబయ్య కార్యదర్శి శ్రీ వి. కృష్ణమూర్తి సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. వి. ఆర్ పార్థసారథి కోశాధికారి శ్రీ పి. వెంకటరావు. (స్వ. వి.)

గ్రామీణ వైద్యుల ప్రాముఖ్యం

డా॥ లక్ష్మీపతి వివరణ

విజయవాడ, మే 20 : ప్రభుత్వం గ్రామీణ వైద్యుల ప్రాముఖ్యాన్ని గుర్తించినదాకే, గ్రామాలలో వైద్య సదుపాయాల ఏర్పాటుకు సంబంధించిన సమస్య పరిష్కారం అవుతుందనీ, గ్రామీణ ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణకు వైద్యులను తీసుకున్నట్లయితే ఆయుర్వేద యునానీలను పునరుద్ధరించవచ్చుననీ, ప్రభుత్వ ఆయుర్వేద వైద్య సంఘ అధ్యక్షుడు డా॥ ఎ. లక్ష్మీపతి ఈ వేళ ఇక్కడ శ్రీ ప్రతివాది భయంకరం కృష్ణమాచార్యుల విదవ వర్ధంతి సభలో ప్రసంగిస్తూ అన్నారు.

ఆయన ఇంకా ఇలా చెప్పారు : "శ్రీ కృష్ణమాచార్యులు పండిత డి. గోపాలాచార్యులు కోవకు చెందిన ఉత్తమ వైద్యులు. ఆయుర్వేద వైద్యాన్ని ఉద్ధరించడానికి వీరు తమ జీవితాలను అంకితం చేశారు."

"దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 10 సంవత్సరాలు అయినా నాయకుల ఆలోచన పరతి మాత్రం ఇంతవరకు రూపు లేదు. వీరికి ఆయుర్వేద వైద్య విధానంలోని విశిష్టత తెలియదు. శ్రీ నెహ్రూ వైద్యుల కొరతినుగూర్చి మాట్లాడుతారుగానీ, గ్రామీణవైద్యుల ప్రాముఖ్యాన్ని గుర్తించినట్లు కనుపించదు."

"వైద్యులు కోరుకునే కన్న బిడ్డలను తయారు కావాలని ఆయుర్వేదం బోధిస్తుంది. స్వలాభాన్ని అపేక్షించకుండా, భూతదయతో సేవచేసే వైద్యుడే ఉత్తముడు ప్రధాని ఇటీవల ఒక గోష్ఠిని ప్రారంభిస్తూ అప్పుడుతులు లేకపోయినా వైద్యులు ఉండాలని సూచించారు. భవనాలమీద వ్యామోహం తగ్గటం ఎంతైనా అవసరం. దేశంలో ఎన్ని వైద్యకళాశాలలు నెలకొల్పినా కాలసిన మేరకు ఆధునికపద్ధతిలో వైద్యులను తయారుచేయటం సాధ్యంకాదు. అందువల్ల ప్రభుత్వం గ్రామీణ ఆయుర్వేద వైద్యుల ప్రాముఖ్యాన్ని గుర్తించాలి. అప్పుడే గ్రామాలలో వైద్యసదుపాయాల ఏర్పాటుకు సంబంధించిన సమస్య పరిష్కారం అవుతుంది"

సుజాతమలలో గ్రామ సహాయకుల శిబిరం

సంజామల, మే 21: జాతీయ విస్తరణ సేవాకేంద్రం అన్వర్యాన 17-వ తేదినుంచి 19-వ తేదివరకు ఇక్కడ నిర్వహించిన ప్రథమ గ్రామ సహాయకుల శిక్షణ శిబిరానికి శ్రీ పెంచేకంటి సీతారామయ్య ప్రారంభోత్సవం జరిపారు.

శిబిరంలో మొదటిరోజు ఉదయం పంచాయతీ ఉపాధ్యక్షుడు శ్రీ టి. యాగంటిరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. శ్రీ ఆర్. రామకృష్ణమూర్తి అధ్యక్షతన సభ జరిగింది. సాంఘిక విద్యా ప్రచారకుడు శ్రీ జి. రామకృష్ణయ్య శిబిర ఆశయాలను వివరించారు. వ్యవసాయశాఖ ఉద్యోగి శ్రీ ఎల్. శంకరరెడ్డి ఆధునిక వ్యవసాయ పనిముట్ల ఉపయోగాన్ని తెల్పారు. పొయంత్రం వ్యవసాయ విషయాలపై చర్చ జరిగింది. రాత్రి వినోద కార్యక్రమాలు జరిగాయి.

రెండవరోజున డా॥ మధుసూదనరావు అధ్యక్షతన సభ జరిగింది. జిల్లా పశు సంరక్షణ శాఖాధికారి శ్రీ ఎ. లక్ష్మణరావు ప్రసంగిస్తూ పశుపోషణ పట్ల రైతులు శ్రద్ధ చూపాలని సలహా చెప్పారు. తిరుపతి శ్రీ బి. వి. నాగిరెడ్డి అధ్యక్షతన మరొక సభ జరిగింది. శ్రీయుతులు పి. ఓబులరెడ్డి, యాగంటిరెడ్డి, సీతారామయ్య మొదలైనవారు వ్యవసాయంలో తమ అనుభవాలను తెల్పారు. రాత్రి వినోద కార్యక్రమాలు ఏర్పాటయ్యాయి. మూడవరోజున ప్రాంతీయ అభివృద్ధి శాఖాధికారి శ్రీ పి. వెంకటేశ్వర నాయుడు అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ ఎ. కోటేశ్వరరావు పంచాయతీ ప్రణాళికనుగూర్చి, శ్రీ జి. రామకోటయ్య భూసార రక్షణ గూర్చి, శ్రీ ఆర్. రామమోహనరావు చిన్న నీటివనరుల ప్రాముఖ్యాన్ని గూర్చి, శ్రీ శంకరరెడ్డి గ్రామ సహాయకుల కర్తవ్యాన్ని గూర్చి ఉపన్యసించారు. పొయంత్రం శిక్షణులకు వివిధ కార్యక్రమాల నిర్వహణలో పోటీలు ఏర్పాటుచేసి, గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టారు.

శిబిర నిర్వహణకాలంలో శిక్షణులు గ్రామీణులు, శ్రమదానం చేసి కోనను నిర్మించారు. ఆధునిక వ్యవసాయ పనిముటను, ఎగువులను ప్రదర్శించారు.

అకాడమీ ధన సహాయనియమావళి

ఆంధ్రశాఖ ప్రకటన

హైదరాబాదు, మే 24 : సంగీత నృత్య నాటకాలకు, చలనచిత్రకళకు సంబంధించిన అనుబంధ సంస్థలకు ధన సహాయం చెయ్యడానికి అవసరమయిన నియమావళిని ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ నేడు ప్రకటించారు.

ఈవిధంగా ధనసహాయం కావాలని అర్థించే అనుబంధసంస్థ రాష్ట్ర సంస్థ నియమావళి ప్రకారం దానికి అనుబంధ సంస్థఅయి ఉండాలి.

రాష్ట్ర సంగీత నృత్య నాటక అకాడమీ కార్యనిర్వాహక వర్గం మే 19, 20 తేదీలలో సమావేశమై ఈ క్రిందివిధంగా ఈ విషయంలో నియమావళి రూపొందించారు. ఇంకా వివరాలు తెలుసుకొనగోరేవారు అకాడమికి వ్రాసి తెలుసుకోవచ్చును.

లాభంకోసం కాకుండా, నృత్య నాటక సంగీతకళలలో పరిశోధన సాగించే సంస్థలుగాని, శిక్షణఇచ్చే సంస్థలుగాని, లేక ఈ కళలను అభివృద్ధి పొందించే సంస్థలుగాని రాష్ట్ర అకాడమికి వ్రాసితెలుసుకోవచ్చును.

(1) జరుపదలచిన వ్యవహారముయొక్క తిరపా:-బహిరంగ వేలంలో భూమిని అమ్ముట.

(2) పై వ్యవహారము జరుపదలచిన భూమియొక్క పరిమాణ వివరము-

గ్రామం పేరు.	భూమి స్వభావం.	విస్తీర్ణం	సర్వే నెం.
నెల్లూరుజిల్లా గూడూరు తాలూకా గూడూరు.	ఇనాం మెరక	ఎం-46 సెంటు	635

హద్దులు తూర్పు : గవర్నమెంటు కాల్వ డిస్ట్రిబ్యూటరీ డొంకపోరంబోకు పడమర: గవర్నమెంటు కాల్వ ఉత్తర॥ గవర్నమెంటు కాల్వ.

(3) పై వ్యవహారమునకు చెందిన ఆస్తియొక్క తాకట్టు తదితర వివరములు:- లేవు.

పై వ్యవహారము విక్రయమైనచో రాగల మొత్తము : ... రు. 2,000

పి. లక్ష్మయ్య, కమిషనరు.

హిందూమత ధర్మాదాయ సంస్థల కమిషనరువారి పరిపాలన శాఖ కార్యాలయము, హైదరాబాదు.

దరఖాస్తు నోటీసు నెం. 16/55 తేది 19-5-58

1951 మద్రాసు హెచ్. ఆర్. అండ్ సి. ఇ. అక్టు 19, సెక్షన్ 55 (1) లోని నిబంధనల ననుసరించి నోటీసు :

నెల్లూరుజిల్లా, నెల్లూరు తాలూకా, గూడూరు గ్రామంలోని శ్రీ చెన్నకేశ్వరస్వామి దేవస్థానం ట్రస్టీ యీ క్రింది షెడ్యూలులో వివరముగా తెలిపిన, యు॥ 00.46 సెంట్లు యినాం భూమిని విక్రయించుటకు ఉత్తర్వులు కోరియున్నారు గావ, యీ విషయములో యెవరికైనను యే విధమైన ఆక్షేపణలు గాని సలహాలుగాని వున్నయెడల, సదరు సలహాలు లేక ఆక్షేపణలు, వ్రాతమూలకముగా 18-6-58 తేదీనగాని లేక ఆలోపుగా గాని కమిషనరు వారి కార్యాలయమునకు చేరునటు పంపుకొనగోరడమైనది.

హైదరాబాద్, హిమయిత్ నగర్ మండలి కమిషనరువారి కార్యాలయములో 18-6-58 తేదిన మధ్యాహ్నం 2 గంటకు యీ విషయమై కమిషనరు వారిచే విచారణ జరుపబడును.

షెడ్యూలు

(1) జరుపదలచిన వ్యవహారముయొక్క తిరపా:-బహిరంగ వేలంలో భూమిని అమ్ముట.

(2) పై వ్యవహారము జరుపదలచిన భూమియొక్క పరిమాణ వివరము-

గ్రామం పేరు.	భూమి స్వభావం.	విస్తీర్ణం	సర్వే నెం.
నెల్లూరుజిల్లా గూడూరు తాలూకా గూడూరు.	ఇనాం మెరక	ఎం-46 సెంటు	635

హద్దులు తూర్పు : గవర్నమెంటు కాల్వ డి